www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 32 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు మంగళవారం సెప్టెంబర్ 08, 2026 పేజీలు:12 వెల.10/-


## గాల్లో ఉండగా.. విమానం ఇంజిన్‌లో తగ్గిపోయిన ఆయిల్



2లో



# కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి క్షమాపణ చెప్పాలి

- తాతా మధును డిస్మిస్ చేయాలి: కాంగ్రెస్ సభ్యులు
- స్పీకర్‌పై వ్యాఖ్యలతో అసెంబ్లీ దద్దరిల్లింది
- తాతా మధుపై చర్యలకు కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం మద్దతు
- బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ ఉసిగొల్పారు: జూపల్లి
- స్పీకర్‌కు అవమానంపై సభ మొత్తం నిలవాలి: కడియం
- తాతా మధుతో పాటు కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- దళిత స్పీకర్‌ను తట్టుకోలేకపోతున్నారు: వంశీకృష్ణ
- తాతా మధును మాట్లాడించిన వారెవరో తేలాలి: వేముల వీరేశం

ట్రైనెట్, సెప్టెంబర్ 7: అసెంబ్లీ స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీ దద్దరిల్లింది. ఎమ్మెల్సీ తాతా మధును డిస్మిస్ చేయాలని సభ్యులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ తీర్మానానికి మద్ధతు తెలిపిన కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం సభ్యులు.. తాతా మధును డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.

తాతా మధు వ్యాఖ్యలపై 2026 సెప్టెంబర్ 7న అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు.. సమావేశాలకు ముందు రోజు బీఆర్ఎస్ సభ్యులను ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఉసిగొల్పి పంపించారని అన్నారు. ప్రభుత్వనిర్ణయాలు తెలుసుకోండి కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదవటం కాదు.. అనర్గళంగా మాట్లాడటం కాదు.. సంస్కారం కదా ముఖ్యం.. అని అన్నారు మంత్రి జూపల్లి. 2016లో ఎస్సీ వర్గీకరణ అంశంపై నిరసనకు దిగిన అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి, సండ్ర లను సభనుంచి డిని?మ్స్ చేయడం జరిగింది. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారని మళ్లీ రేవంత్, సండ్రలను బహిష్కరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే అలా.. ప్రతిపక్షంలో ఉంటే ఇలా అని అన్నారు. పెద్దల సభ సభ్యుడు.. ఏ సంస్కారం చూసి ఆయనకు సభ్యత్వం ఇచ్చారో తెలయదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అందరూ పుట్టుకతో సమానులే.. బతుకుదెరువు కోసం వృత్తులు వచ్చి ఉండొచ్చు.. దాన్ని బేస్ చేసుకొని అవమానకరంగా మాట్లాడితే తగదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్భాషలాడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లిని మాట్లాడితే బాధ ఉండదా.. లోకంలో లేని వారి గురించి మాట్లాడటం శిక్షార్హులే.. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే వంద శాతం సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందేనని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

2లో..



## స్పీకర్‌పై ఘోరమైన భాష.. కేసీఆర్ స్పందించాలి

- తాతా మధు వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఖండించాలి
- స్పీకర్ తల్లిని దూషించేలా వ్యాఖ్యలు సరికాదు
- పోలీసులపై కేటీఆర్ దాడి చేసినట్లు కనిపిస్తోంది
- ప్రజాప్రతినిధులు హుందాగా ప్రవర్తించాలి
- సభా గౌరవాన్ని తగ్గించేలా టీషర్టులపై నినాదాలు
- స్పీకర్‌కు క్షమాపణ చెప్పాల్సిందే
- అవిశ్వాస తీర్మానం బెదిరింపులకు భయపడం

హైదరాబాద్, ట్రైనెట్, సెప్టెంబర్ 7: స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభ్య సమాజం అసహ్యించుకునే భాష మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. స్పీకర్‌పై అంత ఘోరమైన భాష ఉపయోగించడం సరికాదన్నారు. ఈ ఘటనపై స్పందించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఉందన్నారు. కేసీఆర్ స్పందించకుంటే ఆయనే ప్రేరేపించారన్న అనుమానాలు వస్తాయన్నారు. పార్టీ నేతలతో కలిసి శ్రీధర్‌బాబు మీడియా సమావేశం నిర్వహించారు.

### పోలీసులపై కేటీఆర్ చేయిచేసుకున్నట్లు కనబడుతోంది..

"సీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి పోలీసులపై దాడి చేశారు. ఓ శాసనసభ్యుడు యూనిఫామ్‌లో ఉన్న వ్యక్తి కాలర్ పట్టుకున్నారు.

2లో..




## తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

హైదరాబాద్: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును పొడిగించారు. అభ్యంతరాలను స్వీకరించే గడువు గత షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 16 వరకు ఉంది. అయితే, దీన్ని ఇప్పుడు అక్టోబరు 7 వరకు పొడిగించారు. తుది జాబితాను గత షెడ్యూల్ ప్రకారం..

2లో



## నల్లదుస్తులతో వస్తే తప్పేంటి?: సబిత ఫైర్

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నల్ల దుస్తులు ధరించి బీఆర్ఎస్‌నేతలు అసెంబ్లీకి చొచ్చుకొళ్లేందుకు ప్రయత్నించడంతో తీవ్ర గందరగోళం నెలకొంది.



## ఉద్యోగాల పేరిట మోసం.. ఎమ్మెల్యే పీఏ అరెస్ట్

హైదరాబాద్, ట్రైనెట్, సెప్టెంబర్ 7: ఉద్యోగాల పేరిట మోసం చేసిన భద్రాచలం ఎమ్మెల్యే పీఏ కల్యాణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. భద్రాచలం వాసి రాయల శ్రీను ఫిర్యాదుతో కేసు నమోదు అయింది. నిరుద్యోగుల నుంచి సుమారు రూ.8కోట్లు వసూలు చేసినట్లు కల్యాణ్‌పై ఆరోపణలు ఉన్నాయి. 54 మందిని ఆయన మోసం చేసినట్లు సమాచారం. బెట్టింగులకు అలవాటుపడి కల్యాణ్ డబ్బు పోగొట్టుకున్నట్లు సమాచారం.



2లో..

## మాటిస్తే నిలబడతాం.. ఏదైనా ఎదుర్కొంటాం: కొండా సురేఖ

హైదరాబాద్: మాటిస్తే నిలబడతామని.. ఎంతటి కష్టాన్ని అయినా ఎదుర్కొంటామని మాజీ మంత్రి కొండా సురేఖ ఆమె భర్త కొండా మురళి అన్నారు.

## అట్టడుగు వర్గాల బిడ్డలమనేనా.. ఇంత అవమానం?



- స్పీకర్‌ను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలి
- తాతా మధు వ్యాఖ్యలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి
- దళిత స్పీకర్‌ను కేసీఆర్ గౌరవించడం లేదు: సీతక్క
- స్పీకర్ తల్లిని అవమానించడం బాధాకరం
- తాతా మధును వెంటనే డిస్మిస్ చేయాలి
- బీఆర్ఎస్ తీరుపై సభలో సీతక్క భావోద్వేగం

2లో



## ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వ యాప్

- ఆటో డ్రైవర్ల ప్రయోజనం కోసం ప్రత్యేక యాప్
- యాప్ ఏర్పాటుపై ఐటీ శాఖకు లేఖ
- ఆటో కార్మికుల సంక్షేమ బోర్డుపై చర్యలు
- ఆటో ఛార్జీల పెంపునకు ప్రభుత్వం సిద్ధం
- 2012 తర్వాత ఛార్జీలు పెరగలేదు: పొన్నం
- ఛార్జీల పెంపుపై కమిటీ ఏర్పాటు
- ఈవీ ఆటోల 'లాస్ట్ మైల్' పాలసీపై ప్రచారంలో వాస్తవం లేదు

2లో

## మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం: కేటీఆర్




- మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం: కేటీఆర్
- సబితా ఇంద్రారెడ్డిపై దాడికి సీఎం రేవంత్‌దే బాధ్యత: కేటీఆర్
- మహిళలపై దాడిని కప్పిపుచ్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్
- జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తాం
- స్పీకర్‌పై అవిశ్వాసంపై ఆలోచిస్తాం
- అసెంబ్లీని నెలరోజులు నిర్వహించాలి: కేటీఆర్

2లో

## ఇరిగేషన్‌లో కేసీఆర్ తప్పులే ప్రస్తుత సమస్యలకు కారణం

- కాళేశ్వరంపై కేసీఆర్ ఇంకా మాట్లాడటం సిగ్గుచేటు
- కాళేశ్వరం నిర్మాణానికి రూ.లక్ష కోట్లు ఖర్చు
- సరిగా నిర్మించకపోవడం వల్లే ప్రస్తుత సమస్యలు
- నీటి సమస్యకు ఎల్‌నినో.. కేసీఆర్ రెండు కారణాలు
- నీటి పంపకాలతో తెలంగాణకు కేసీఆర్ అన్యాయం
- కేసీఆర్ ఇరిగేషన్ శాఖను నాశనం చేశారు: ఉత్తమ్


హైదరాబాద్, ట్రైనెట్, సెప్టెంబర్ 7: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ ఇంకా మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు.



"నేనే ఇంజనీర్ అంటూ కేసీఆర్ కాళేశ్వరం కట్టించి.. చివరకు కూల్చేశారు. కాళేశ్వరం నిర్మాణానికి లక్ష కోట్లు ఖర్చు చేసినా.. సరిగా నిర్మించకపోవడం వల్లే ప్రస్తుత సమస్యలు వచ్చాయి. నీళ్ల సమస్యకు రెండు కారణాలు ఉన్నాయి.. ఒకటి ఎల్‌నినో, మరొకటి కేసీఆర్. నీటి పంపకాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు అన్యాయం చేశారు. ఇరిగేషన్ శాఖను నాశనం చేశారు. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ చేసిన తప్పుల వల్లే ప్రస్తుత సమస్యలు ఎదురవుతున్నాయి. ఆయన మాట్లాడిన భాష వల్లే తెలంగాణ

## నా మాటలపై విచారం వ్యక్తం చేస్తున్నా: ఎమ్మెల్సీ తాతా మధు

హైదరాబాద్, ట్రైనెట్, సెప్టెంబర్ 7: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే తనకు గౌరవముందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. అనని మాటలను తనకు ఆపాదించడం సరికాదని చెప్పారు. "స్పీకర్‌ను నేనేమీ అనలేదు. ఆయన్ను అన్నట్లు భావిస్తే నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా. నా మాటలపై విచారం వ్యక్తం చేస్తున్నా. నాపై దాడి చేసి గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. నాపై దాడి చేసిన వారిని మాత్రమే ఆవేశంతో అన్నాను" అని తాతా మధు వివరణ ఇచ్చారు.



2లో..

# తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి
అక్టోబరు 19న ప్రకటించాల్సి ఉండగా, రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు నవంబరు 9న ప్రకటిస్తారు.

**సీఈవో కీలక సమావేశం**
తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) సుదర్శన్ రెడ్డి సోమవారం అదనపు సీఈవో డాక్టర్ వసం వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సీఈవో జి.ఎస్. చారి కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026పై జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఓటరు నమోదు అధికారులు (ఈఆర్ఓలు)తో వీడియో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఎస్ఐఆర్-2026 కింద నోటీసుల పంపిణీ, విచారణల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఆయన దృష్టి సారించి, ఈ కింది సూచనలు చేశారు.

నోటీసుల పంపిణీ: ప్రతి నోటీసును సంబంధిత ఓటరుకు బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) వ్యక్తిగతంగా అందజేసేలా చూడాలి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల చిరునామాలను గుర్తించేందుకు బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏలు) సహాయం బీఎల్ఓలు తీసుకోవాలి.

పెండింగ్ కేసుల పరిష్కారం: జిల్లాలకు అందించిన అదనపు లాగిన్‌లను వినియోగించి పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించేలా చూడాలి.

అన్-మ్యాపింగ్, అసాధారణ కేసుల జాబితాలు: రాజకీయ పార్టీల సమావేశాల్లో అన్-మ్యాపింగ్, అసాధారణతల కేసుల జాబితాలను రాజకీయ పార్టీలకు అందజేయాలి. క్లెయిమ్‌లు, అభ్యంతరాల కాలంలో బీఎల్ఏలు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలి.

పత్రాల అప్‌లోడ్: భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు పత్రాలను సరిగ్గా అప్‌లోడ్ చేయాలి. కంప్యూటర్ ఆపరేటర్లు ఎలాంటి తప్పులు చేయకూడదు. వారి పర్యవేక్షణలో కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పులకు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు బాధ్యత వహించాలి.

విచారణ కేంద్రాలు ఏర్పాటు చేయని ప్రాంతాల్లో వృద్ధులు, దివ్యాంగుల (పీడబ్ల్యూడీలు) ఇళ్లకు సూపర్‌వైజర్లు వెళ్లాలని ఆదేశించారు. ఓటర్లకు సహాయం చేసేందుకు ఈఆర్ఓ, డీఈఓ స్థాయిలో సహాయ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలి.

అదనంగా, నోటీసుల అందజేత, విచారణల షెడ్యూల్, ఈఆర్ఓ, డీఈఓ లాగిన్‌లలో పెండింగ్ కేసుల పరిష్కారంపై అన్ని జిల్లాల డీఈఓలతో ప్రధాన ఎన్నికల అధికారి పురోగతిని సమీక్షించారు.

# స్పీకర్‌పై ఘోరమైన భాష.. కేసీఆర్ స్పందించాలి

మొదటిపేజీ తరువాయి
పోలీసులపై దాడి చేయడం మీడియా ఛానళ్లలో స్పష్టంగా కనిపించింది. పోలీసులపై కేటీఆర్ చేయిచేసుకున్నట్లు కనబడుతోంది. పోలీసు సిబ్బంది గొంతు నొక్కుతున్నట్లు కనిపించింది. ఉమ్మడి రాష్ట్రంలోనూ పోలీసులపై ఇలాంటి ఘటనలు జరగలేదు. ప్రజాప్రతినిధులు హుందాగా ప్రవర్తించాలి. బీఆర్ఎస్ సభ్యుల తీరు చాలా దారుణంగా ఉంది. అసెంబ్లీలోకి బ్యాడ్జీలు తీసుకురాకూడదని గత బీఆర్ఎస్ ప్రభుత్వమే రూల్స్ రూపొందించింది. రూల్స్‌కు అనుగుణంగానే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. టీషర్టుపై నినాదాలు ఉంటే అనుమతించకూడదనే నిబంధన ఉంది.

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక న్యాయం, మాకో న్యాయమా అని కేటీఆర్ అంటున్నారు. రాహుల్ టీషర్టుపై ఏదీ రాసుకుని లోక్‌సభకు వెళ్లలేదు. సభా గౌరవాన్ని తగ్గించేలా బీఆర్ఎస్ సభ్యులు టీషర్టులపై నినాదాలు ఉన్నాయి. గతంలో ప్లకార్డులు అనుమతించరని చెబితే మేము తీసుకెళ్లలేదు. మహిళా సభ్యులకు ఇబ్బంది జరిగిందని తెలియగానే సీఎం సమీక్ష చేశారు. ఏవైనా లోటుపాట్లు జరిగితే మా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుంది.

**ఆ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు**
తాతా మధు వ్యాఖ్యలకు బీఆర్ఎస్ బాధ్యత వహించాలి. ఆయన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదు. స్పీకర్ తల్లిని దూషించేలా వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం?. దళిత వ్యతిరేక పార్టీగా బీఆర్ఎస్ నిరూపించుకుంది. తాతా మధు వ్యాఖ్యలు విని స్పీకర్ కన్నీరు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ పోలీసులను బెదిరిస్తున్నారు. శాసనసభను దుశ్శాసన సభ అని కేటీఆర్ అవమానించారు. మహిళల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు. మహిళా మంత్రి లేకుండా ఐదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నడిపింది. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతామని కేటీఆర్ బెదిరిస్తున్నారు. ఆ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు. స్పీకర్‌కు క్షమాపణ చెప్పాల్సిందే. ఆ తర్వాతే మిగతా కార్యకలాపాలు ఉంటాయి. అసెంబ్లీ ప్రాంగణానికి సంబంధించి పూర్తిస్థాయి అధికారం స్పీకర్, ఛైర్మన్‌కే ఉంటుంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి క్షమాపణ చెప్పాలి

మొదటిపేజీ తరువాయి
**సీరియస్ ఇష్యూను బీజేపీ డైవర్ట్ చేయడానికి చూస్తోంది: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ఇది అత్యంత బాధాకరమైన పరిస్థితి అని అన్నారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దళితులు బాధపడుతున్నారు. 22ఏ పై బీజేపీ నేతలు ఇప్పుడు డిమాండ్ చేయడం తగదని.. సీరియస్ ఇష్యూను డైవర్ట్ చేయవద్దు, డైల్యూట్ చేయవద్దని అన్నారు. ఆ విషయాన్ని ప్రస్తుతం వాయిదా వేసుకోవాలని.. లేదంటే బీజేపీ, బీజేఎల్పీ ఈ ఇష్యూని డైవర్ట్ చేయాలని చూస్తుందని భావించాల్సి వస్తుందన్నారు.

స్పీకర్ కు జరిగిన అవమానంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. శాసన సభ సభాపతికే గౌరవం లేకపోతే, రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. స్పీకర్ కు అండగా ఉండేందుకు సభ మొత్తం ముక్త కంఠంతో నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చొక్కాలు విప్పేసే పోలీసుల మీదికి, రౌడీలు, గూండాల మాదిరిగా వెళ్లటం పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నానని.. బడుగు బలహీన వర్గాలపై ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని అన్నారు. సీఎం ప్రవేశ పెట్టిన తీర్మానానికి మద్దతు ఇస్తున్నామని.. ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు.

**దళితుడు స్పీకర్ గా ఉంటే తట్టుకోలేక పోతున్నరు: ఎమ్మెల్యే వంశీకృష్ణ**
స్పీకర్ పై ఇలాంటి మాటలు మాట్లాడటం తగదని అన్నారు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ. రాకెట్ యుగంలో ఇలాంటి వివక్ష కొనసాగటం అత్యంత బాధాకరమని అన్నారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ దళితుడు, తెలంగాణ రాష్ట్ర బిల్లును ప్రవేశ పెట్టింది అప్పటి స్పీకర్ మీరాకుమార్ దళితురాలు, ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే దళితులేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రపంచపటాలు పరిశీలించండి

స్పీకర్ పై ఇలాంటి వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. తాతా మధుతో పాటు కౌశిక్ రెడ్డిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి ముఖ్య కారణం కేసీఆర్ అని అన్నారు. సభకు వస్తే దళిత స్పీకర్ ను అధ్యక్షా అనాల్సి వస్తుందని.. అందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావటం లేదన్నారు. సీఎం రేవంత్ ను చూస్తే కేసీఆర్ కు భయం వేస్తున్నట్లు అనిపిస్తుందన్నారు.

తాతా మధుతో మాట్లాడించిన వాళ్లు ఎవరో తేలాలని అన్నారు ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే వేముల వీరేశం. స్పీకర్ ను అవమానించడం లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మాట్లాడించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మాటిస్తే నిలబడతాం.. ఏదైనా ఎదుర్కొంటాం: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి
ఈ మేరకు సోషల్ మీడియాలో కొండా సురేఖ ఓ వీడియోను షేర్ చేశారు. "కొండా మురళి మాటిస్తే తల తాకట్టు పెట్టయినా నెరవేరుస్తారు. ఆయన మాటిచ్చారంటే ఆస్తి అమ్మి అయినా చేయాల్సిందే" అని అన్నారు. ఇటీవల కొండా సురేఖను తెలంగాణ మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# ఇస్రో ప్రైవేటీకరణ ఉండదు - ఛైర్మన్ వి.నారాయణన్



ఇస్రో ప్రైవేటీకరణపై ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలకు ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ తెరదించారు. ఇస్రోను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని చెప్పారు. ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలపై వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం పెరిగినా.. ఇస్రోకు ముప్పు లేదని తెలిపారు. బెంగళూరు స్పేస్ ఎక్స్‌పోలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పరిశ్రమల పాత్ర కొత్తదేమీ కాదని నారాయణన్ పేర్కొన్నారు. విస్తృత బాధ్యతలు చేపట్టేలా ఇస్రో మరింత శక్తిమంతంగా మారుతుందన్నారు. ప్రస్తుతం సుమారు 450 పరిశ్రమలు ఇస్రోతో కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. దేశ అవసరాలకు ఏటా దాదాపు 50 లాంచ్ వెహికిల్స్ అవసరమని.. ఆ స్థాయిలో ప్రయోగ సామర్థ్యాన్ని పెంచాలంటే ఇస్రోతో పాటు మరింత విస్తృత వ్యవస్థ కీలకమన్నారు.

# గాల్లో ఉండగా.. విమానం ఇంజిన్‌లో తగ్గిపోయిన ఆయిల్




మొదటిపేజీ తరువాయి
ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఓ విమానం గాల్లో ఉండగా ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. దీంతో ఆ విమానాన్ని వెనక్కి మళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ విమానం సోమవారం ఉదయం కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అబుధాబికి బయల్దేరింది. టేకాఫ్ అయిన సుమారు 50 నిమిషాల తర్వాత.. మొదటి ఇంజిన్‌లో ఆయిల్ తగ్గడాన్ని పైలట్లు గుర్తించారు. ఆయిల్ ప్రెజర్ ప్రమాదకర స్థాయికి చేరడంతో వెంటనే ఆ ఇంజిన్‌ను ఆపివేశారు. మిగిలిన ఒకే ఇంజిన్‌తో ప్రయాణం కొనసాగించడం కష్టం కావడంతో విమానాన్ని వెనక్కి మళ్లించారు. ఒకే ఇంజిన్‌తో 45నిమిషాల పాటు ప్రయాణించిన ఆ విమానం పైలట్ల అప్రమత్తతో సురక్షితంగా కొచ్చి విమానాశ్రయంలో దిగింది. దీనిపై విమానయాన సంస్థ స్పందించింది. ఘటనకు దారి తీసిన పరిస్థితులపై అంతర్గత విచారణ కొనసాగుతోందని తెలిపింది. మరోవైపు ఈ ఘటనపై అధికారిక దర్యాప్తు చేపట్టాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ సంబంధిత అధికారులను ఆదేశించింది.

**అమృత్‌సర్ ఎయిర్‌పోర్టు వద్ద డ్రోన్‌ల కలకలం..**
అమృత్‌సర్ ఎయిర్‌పోర్టు వద్ద అనుమానాస్పద డ్రోన్‌లు కలకలం సృష్టించాయి. ఈ విమానాశ్రయం భారత్- పాక్ సరిహద్దులకు సమీపంలో ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా ఏడు విమానాలను దారి మళ్లించామని.. కొన్ని గంటలపాటు ఎయిర్‌పోర్టులో కార్యకలాపాలను నిలిపివేశామని వెల్లడించారు. విమానాశ్రయ ప్రహరీ గోడ వెలుపల పలు డ్రోన్లు అనుమానాస్పదంగా ఎగురుతూ కనిపించినట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వెల్లడించింది.

# లంచాలను ఈఎంఐల్లాగా ఇవ్వాల్సి వచ్చింది: డీఎంకేపై విజయ్ తీవ్ర విమర్శలు

తమిళనాడు అసెంబ్లీ వేదికగా ప్రతిపక్ష పార్టీ డీఎంకేపై సీఎం విజయ్ విరుచుకుపడ్డారు. బ్యాంకు రుణాలకు ఈఎంఐలు కట్టినట్టుగా వాయిదాల పద్ధతిలో ప్రభుత్వ కాంట్రాక్టర్లు ఆ ప్రభుత్వానికి లంచాలు ఇచ్చుకోవాల్సి వచ్చిందని విమర్శలు గుప్పించారు. దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పొందుపర్చిన వివరాల ఆధారంగా తాను ఈ విమర్శలు చేస్తున్నట్లు చెప్పారు. కాంట్రాక్ట్ విలువలో ఆ మొత్తం 10 శాతం వరకు ఉండేదన్నారు.

# మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ వద్ద పోలీసులు వ్యవహరించిన తీరును రాష్ట్రం మొత్తం చూసిందన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.
"సబితా ఇంద్రారెడ్డి జుట్టు పట్టుకుని గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. ఆమెపై దాడికి బాధ్యుడు సీఎం రేవంత్‌రెడ్డే . కోవా లక్ష్మి లేకుంటే సునీతా లక్ష్మారెడ్డి ఇనుప కంచెలపై పడేవారు. శాసనసభ దుశ్శాసన పర్వంలా మారింది. డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్, డైవర్షన్ మాత్రమే రేవంత్‌కు తెలుసు. మహిళలపై దాడిని కప్పిపుచ్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేశారు. మమ్మల్ని ఆపాలని స్పీకర్ చెప్పారంటూ పోలీసులు చెబుతున్నారు"

**స్పీకర్‌పై అవిశ్వాసం.. ఆలోచిస్తాం**
"మేం నిలదీస్తామని తెలిసే.. మమ్మల్ని అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నారు. మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం. హోంమంత్రిగానూ ఉన్న రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే. ఈ అంశాన్ని ఇక్కడితో వదిలిపెట్టం.. జాతీయ మహిళా కమిషన్ దగ్గరకూ వెళ్తాం. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి.. అసెంబ్లీని నెలరోజులు నిర్వహించాలి. సీఎంను విమర్శిస్తే మైక్ ఇవ్వను అనడమేంటి? స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టే అంశంపై ఆలోచిస్తాం" అని కేటీఆర్ అన్నారు.

# అట్టడుగు వర్గాల బిడ్డలమనేనా.. ఇంత అవమానం?: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి
బీఆర్ఎస్ సభ్యుల తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని తెలంగాణ మంత్రి సీతక్క విమర్శించారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై ఆ పార్టీ సభ్యుడు తాతా మధు అత్యంత హేయమైన భాష వాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలన్నారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు.
"తాతా మధు వ్యాఖ్యలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలి. ఆయన డైరెక్షన్‌లోనే బీఆర్ఎస్ సభ్యులు ఇలా మాట్లాడారు. దళితులంటేనే ఆ పార్టీకి నచ్చదు. స్పీకర్‌గా దళితుడు ఉండటం కేసీఆర్‌కు నచ్చదు. దళితుడైన స్పీకర్‌ను అధ్యక్షా అనాల్సి వస్తుందనే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. గతంలో సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క ఉంటే ఓర్వలేక ఆయన్ను తొలగించారు. గతంలో జగదీశ్‌రెడ్డి కూడా ఇదే తరహాలో మాట్లాడారు. స్పీకర్ తల్లిని అవమానించడం బాధాకరం. ఆయన ఉన్నత స్థాయికి వెళ్లినందుకు తల్లిని అవమానించాలా?అట్టడుగు వర్గాల బిడ్డలమనేనా.. మనకింత అవమానం? "అంటూ సీతక్క ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.

# నా మాటలపై విచారం వ్యక్తం చేస్తున్నా: ఎమ్మెల్సీ తాతా మధు

మొదటిపేజీ తరువాయి
స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. శాసనసభలో సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కూడా తాతా మధు వ్యాఖ్యలను ఖండించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పలువురు నేతలు కోరారు. ఈ నేపథ్యంలో తాతా మధు స్పందించారు.

# ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వ యాప్

మొదటిపేజీ తరువాయి
ఆటో డ్రైవర్లకు ప్రయోజనం చేకూరేలా ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ రూపొందించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ మేరకు ఐటీ శాఖ మంత్రికి ఇప్పటికే లేఖ రాసినట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టి 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ' పాలసీ తీసుకురానున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి విధానంపై ఎలాంటి చర్చ జరగడం లేదని తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కార్మిక శాఖతో కలిసి ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి, అనంతరం శాసనసభలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.
2012 తర్వాత ఆటో ఛార్జీలు పెంచలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఛార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఛార్జీల పెంపుపై రవాణా శాఖ అధికారులు, ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఎంత మేర ఛార్జీలు పెంచాలనే అంశంపై కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని, ఆ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపును అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు.

# నల్లదుస్తులతో వస్తే తప్పేంటి?: సబిత ఫైర్

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు వ్యవహరించిన తీరుపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తన జుట్టు పట్టుకుని బలవంతంగా వాహనంలోకి ఎక్కించారని, నల్ల దుస్తులు ధరించి ఆసెంబ్లీకి వస్తే తప్పేంటని ఆమె మండిపడ్డారు.
కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ నల్లదస్తులతో పార్లమెంట్‌కు వెళితే తప్పులేనప్పుడు తాము అదే తరహాలో నిరసన చేపడితే తప్పు ఏంటి అని ఆమె ప్రశ్నించారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మనుపెన్నడూ ఇలాంటి పాలన చూడ లేదన్నారు. పోలీసులు ముసుగులో రౌడీలను దించారని.. రాజ్యాంగాన్ని ఖూనీ చేశారని ఇతర మహిళా నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ వారు ఆవేదన వ్యక్తంచేశారు.
మరోవైపు అసెంబ్లీ లోపలికి వెళ్తున్న సమయంలో పోలీసులు ఇష్టానుసారంగా తోసేశారు, చీర లాగేశారని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఎలాంటి ప్లకార్డులు లేకుండా లోపలికి వెళ్లాం, కాలికి గాయమైంది. స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని ఇలాంటి పాలన ఎప్పుడూ చూడలేదంటూ విమర్శించారు. పోలీసుల ప్రవర్తనకు ఆమె తీవ్ర ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజని అభివర్ణించారు. ఈ నిరసనల నేపథ్యంలో పోలీసులు, బీఆర్ఎస్‌నేతల మధ్య జరిగిన తోపులాటలో మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు, జగదీష్‌రెడ్డి, తదితర నేతలను అదుపులోకి తీసుకున్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 08, 2026
www.trinetnews.com

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

- ఆటో ఛార్జీల పెంపునకు ప్రభుత్వం సానుకూలం కమిటీ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపు అమలు
- లాస్ట్ మైల్ కనెక్టివిటీ లో భాగంగా ఆర్టీసీ ఈవీ ఆటో లు నడిపే ప్రసక్తే లేదు ఇది దుష్ప్రచారం మాత్రమే
- ఓలా, ఉబెర్ తరహా లో ప్రభుత్వమే యాప్ ప్రవేశపెట్టడానికి ఐటీ శాఖ తో సంప్రదింపులు జరిపాం
- హైదరాబాద్‌లో 18,700 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం రూ.1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం
- ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి శాసన సభ లో బిల్లు ప్రవేశపెడతాం - ఆటో కార్మిక సంఘాల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి



**హైదరాబాద్, ట్రైనెట్, సెప్టెంబర్ 7:** రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి తెలిపారు. ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కీలక సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘాలు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకురాగా.. ఆయా అంశాలపై మంత్రులు, ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు. గత ఆగస్టు 23న జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను కూడా సమీక్షించారు.

**సమావేశంలో కీలక నిర్ణయాలు, అంశాలు**

ఈవీ ఆటోలపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టి లాస్ట్ మైల్ కనెక్టివిటీ పాలసీ తీసుకురానున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి విధానంపై ఎలాంటి చర్చ జరగడం లేదన్నారు.

**ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు**

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కార్మిక శాఖతో కలిసి ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి శాసనసభలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో ఛార్జీల పెంపునకు సానుకూల నిర్ణయం

2012 తర్వాత ఆటో ఛార్జీలను పెంచలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆటో ఛార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రవాణా శాఖ అధికారులు, ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని చెప్పారు. ఎంత మేర ఛార్జీలు పెంచాలనే అంశాన్ని కమిటీ నిర్ణయించి ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని, ఆ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపును అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వ ప్రత్యేక యాప్

ఆటో డ్రైవర్లకు ఉపయోగపడేలా ఓలా, ఉబర్, ర్యాపిడో తరహాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ రూపొందించే అంశంపై ఇప్పటికే ఐటీ శాఖ మంత్రికి లేఖ రాశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

**పెండింగ్, తిరస్కరించిన పర్మిట్లకు పరిష్కారం**

జీఓ ఎంఎస్ నం.263 కింద తిరస్కరించబడిన కేసులు, గడువు ముగిసిన పర్మిట్లకు సంబంధించిన ఆటో రిక్షా పర్మిట్ కోటాను విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**అగ్రిగేటర్ పాలసీపై అధ్యయనానికి కమిటీ**

అగ్రిగేటర్ల ద్వారా వైట్ ప్లేట్ వాహనాల వినియోగంపై ఆటో సంఘాలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన అగ్రిగేటర్ పాలసీలో ద్విచక్ర వాహనాలను ఉపయోగించుకునే అవకాశం ఉందని, దీనివల్ల నిరుద్యోగ సమస్యను కొంతవరకు తగ్గించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో అగ్రిగేటర్ పాలసీపై రవాణా శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

**ఇతర జిల్లాల ఆటోలపై నిబంధనల అమలు**

ఇతర జిల్లాలకు చెందిన ఆటోలు హైదరాబాద్ నగరంలో తిరగకుండా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆటో సంఘాలు కోరాయి. దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ హామీ ఇచ్చింది. నిబంధనల అమలులో నగర ఆటో కార్మిక సంఘాలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి సూచించారు.

**సారథి పోర్టల్‌లో ఆటో లైసెన్స్ సమస్యకు పరిష్కారం**

సారథి పోర్టల్‌లో ఆటో రిక్షా డ్రైవింగ్ లైసెన్స్ కేటగిరీకి సంబంధించి స్పష్టత లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం ఎల్ఎంవీ (లైట్ మోటార్ వెహికల్) లైసెన్స్ ఉన్న వారికి ఆటో నడిపే విషయంలో ఉన్న నిబంధనలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో 18,766 ఆటోలకు రెట్రోఫిట్మెంట్ కోసం ఆర్థిక సహాయం

హైదరాబాద్ నగరంలో డీజిల్, పెట్రోల్ ఆటోల స్థానంలో పర్యావరణహిత వాహనాలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా ఆటోలను రెట్రోఫిట్మెంట్ చేసుకునేందుకు హైదరాబాద్ నగరంలోని సుమారు 18,700 ఆటోలకు ఒక్కో ఆటోకు రూ.1.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు.

ఈ కార్యక్రమం కోసం వివిధ శాఖల సమన్వయంతో సుమారు రూ.200 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బీమా పాలసీ పై

ఆటో డ్రైవర్ల ప్రమాద, సహజ మరణ బీమా అంశంపై కార్మిక శాఖతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆటో డ్రైవర్లతో పాటు ఇతర వర్గాలకు కూడా భరోసా కల్పించేలా ప్రత్యేక బీమా పాలసీని తీసుకురావడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించేలా ఇందిరమ్మ పాలసీ తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో ఆటో కార్మికుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, అడిషనల్ కమిషనర్ రమేష్, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, వెంకట రమణ, కార్మిక శాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్ అధికారులు, వివిధ ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్ల టీ షర్టులతో బీఆర్ఎస్ నాయకులు నిరసన





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7;** తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డగించడంతో ఉద్రిక్తత చోటుచేసుకొంది. నల్లని టీషర్టులతో నినాదాలు చేసుకొంటూ వచ్చిన బీఆర్ఎస్ నాయకులను అలా రావద్దని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల అభ్యంతరంతో టీషర్టులు విప్పి బనియన్లతో హరీష్ రావు , ఎమ్మెల్యేలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అసెంబ్లీ ప్రవేశద్వారం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తంచేశారు. హరీష్ రావు తో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని కూడా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.

# ఆత్మీయుల మధ్య అత్యంత ఘనంగా డా లక్ష్మీవీర మల్లు జన్మదిన వేడుకలు

**ట్రై నెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:** సామాజిక కార్యకర్త, రా చెరువు పరిరక్షణ సమితి, అనుశ్రీ, సాయి అనుశ్రీ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మ శాలి సంఘము ముఖ్య సలహా దారులు డా లక్ష్మీవీర మల్లు జన్మదిన వేడుకలు పద్మ శాలి సంఘము పెద్దలు బోడుప్పల్ సీనియర్ నాయకులు యాదవ సంఘము అధ్యక్షులు మాజీ వార్డ్ మెంబర్ తోట కూర రవీందర్ యాదవ్ అనుశ్రీ, సాయి అనుశ్రీ నగర్, మల్లయ్య నగర్,గాయత్రి, సప్తగిరి కాలనీల మిత్రుల సమక్షంలో కేక్ కట్టింగ్, సన్మాన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.ఈ సందర్భంగా డా లక్ష్మి వీరమల్లు మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలు,సహాయ సహాకారాలు ఉన్నంత వరకు నేను మీ వెంట ఉండి వీలైనంత లో సామాజిక కార్యక్రమంలో ముందుకు వెళదాం అని ముక్యంగా బోడుప్పల్ లోని సుమారుగా అందరు నాయకులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది అనేక కాలనీల మిత్రులు, వివిధ సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రా చెరువు ప్రాంతం మిత్రులు, మీడియా ప్రతినిధులు అందించిన సహాయ సహకారాలు నేను సామాజిక కోణం వైపు ప్రయాణం చేసే అవకాశం అందించిందిచిన మీ అభిమానం నన్ను ఈ విధంగా ముందుకు తీసుకొని వెళ్తుందని చెప్పారు.ఈ కార్యక్రమం నిర్వాంచిన మిత్రులకు,ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా,



స్వయంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా తోట కూర రవీందర్ స్పందిస్తూ డా లక్ష్మీవీర మల్లు నాకు పరిచయం అయి పది సంవత్సరాలు అయింది అప్పటి నుండి ఇప్పటి వరకు తాను సామాజిక పరంగా చేసే కార్యక్రమాలు నేను ఎంతగానో మంత్రాముగ్ధులను చేసాయి. రా చెరువు అభివృద్ధి విషయంలో తాను ఒక ముఖ్య పాత్ర పోషించి నాయకుల, ప్రజా సంఘాల,స్వచ్ఛంద సంస్థల,అధికారుల మన్ననలు పొందారు. రా చెరువు విషయంలో బోడుప్పల్ ప్రజల్లో తాను



ఒక ముద్ర వేసుకున్నారు. అది జీవితంలో ఒక మైలు రాయిగా మిగిలింది. ఇప్పుడు అయన పేరు రా చెరువు వీరమల్లు అనే విధంగా తాను అందరిని కలుపుకొని ప్రయాణం సాగించారు. ఇలాంటి వారికి దేవుడు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇంకా సమాజానకి ఎన్నో విధాలా ఉపయోగ పడే విదంగా ఆశీస్సులు ఇవ్వాలని చెప్పారు. పద్మ శాలి సంఘము పెద్దలు మాట్లాడుతూ సంఘానికి వారు అందించే సూచనలు మాకు ఎంతో దైర్యంగా ముందుకు వెళ్లే విదంగా ఉంటాయి అని అభిప్రాయం వ్యక్తం చేసారు. కాలనీల సభ్యులు కూడా ప్రతీ విషయంలో మాకు సూచనలు అందిస్తు మమ్మల్ని భుజం తడుతూ కాలనీల అభివృద్ధి విషయంలో యువత ముందుకు సాగాలి అని అనునిత్యం మాకు చెబుతున్న తీరు మాకు ఎంతగానో సంతృప్తిని ఇచ్చిందని వారు ఆయురారోగ్యాలతో ఉంటూ సామాజిక కోణంలో ముందుకు సాగాలి అని అభిప్రాయం వ్యక్తం చేసారు.

# ఆత్మకూరు(ఎం)ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా కూరెళ్ల మత్స్యగిరి



**ట్రై నెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన కూరెళ్ళ మత్స్యగిరికి హార్థిక శు భాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్వీ మండల నాయకులు కూరెళ్ల మణికుమార్.

## నూనెముంతల బుచ్చిరాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్,



**ట్రై నెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నూనెముంతల బుచ్చిరాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్.వీరివెంటా మండల నాయకులు,సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తికరెడ్డి హౌస్ అరెస్ట్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్07**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తికరెడ్డిని తార్నాక లోని ఆమె నివాసం లో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఇందిరాపార్కు వద్ద నిరసన కార్యక్రమానికి అనుమతి కోరినా పోలీసులు అనుమతి నిరాకరించారని కార్తికరెడ్డి తెలిపారు. బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో చాలా వరకు అమలు కాలేదని ఆరోపించారు.

ప్రభుత్వం 1,000 రోజుల పాలన పేరుతో కోట్లాది రూపాయలు ప్రచార కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. మరోవైపు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు చెల్లించకుండా వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు.

రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ఆమె ప్రశ్నించారు.

విద్యార్థుల సమస్యలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని, హామీలను అమలు చేయలేకపోతే విద్యాశాఖ బాధ్యత వహిస్తున్న వారు పదవికి రాజీనామా చేయాలని కార్తికరెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్.

**హైదరాబాద్ ట్రైన్ నైట్ న్యూస్సికింద్రాబాద్, సెప్టెంబర్ 7:**



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండో దశ కార్యక్రమాన్ని మెట్టుగూడలో నిర్వహించారు. మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, కొత్తగా ఓటు హక్కు పొందేందుకు అర్హులైన వారికి ఫారం-6 అందజేశారు. కొత్త ఓటర్లు ఫారం-6ను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు.

ఈ సందర్భంగా ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్యంలో ఎంతో ముఖ్యమని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు లేని యువత, కొత్త ఓటర్లు ఫారం-6 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మొహద్ సాజిద్, కాటినీడి నాగరాజు, అబ్దుల్ మన్నాన్, మహి, పృథ్వీరాజ్, మహిళా నాయకురాళ్లు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# వీరేంద్రకు మానవ హక్కుల కమిటీ బాధ్యతలు



**హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్, ట్రైనేట్ న్యూస్ సెప్టెంబరు 7 :** దిల్‌సుఖ్‌నగర్‌లో ఈరోజు జరిగిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా (×ూ=జ×) కార్యక్రమంలో యూత్ వింగ్‌కు చెందిన సుమారు 35 మంది సభ్యులకు ఐడీ కార్డులు, సర్టిఫికెట్లను నేషనల్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రజినీష్, నేషనల్ అడ్వైజర్ లక్ష్మీ సౌజన్య, లీగల్ అడ్వైజర్ భానుమూర్తి, నేషనల్ సేవాదళ్ వైస్ చైర్మన్ దివ్య గౌడ్, తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఉత్తమ్ కుమార్తో పాటు యూత్ టీం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యూత్ జుజ సభ్యుడిగా గాలం వీరేంద్ర బాబుకు సర్టిఫికెట్, ఐడీ కార్డు అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణ, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తానని వీరేంద్ర తెలిపారు.

# సేవా కార్యక్రమాలతో కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా 107వ జయంతి సందర్భంగా హాలియా గ్రేటర్ వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఏడు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సేవా స్ఫూర్తిని చాటేలా వివిధ కార్యక్రమాలను చేపట్టి ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉషారాణి, కోశాధికారి నీలా పద్మ, ప్రాంతీయ కార్యదర్శి కుక్కడపు ఝాన్సీ లక్ష్మి, చార్టర్డ్ ప్రెసిడెంట్ గార్లపాటి శోభ, మారం అనిత, పద్మ, అనిత, సుకన్య, సత్యవతి తదితరులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



అలాగే హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కేస శేఖర్, కార్యదర్శి అంకిశెట్టి రమేష్, కోశాధికారి చిట్టిపోలు సురేందర్, ఐపీసీ కొండూరు శోభన్ బాబు, జిల్లా ఇన్‌చార్జ్ బచ్చు సతీష్, రీజియన్ చైర్మన్ గందే మహేష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, పాంపాటి వెంకటేశం, దామోదర్, రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా అవసరమైన వారికి అండగా నిలవడం వాసవి క్లబ్‌ల ప్రధాన లక్ష్యాల్లో ఒకటని పేర్కొన్నారు.
కార్యక్రమాల్లో వాసవి క్లబ్ సభ్యులు, వాసవి వనితా క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.
జై వాసవి జై జై వాసవి


# సాంబార్ లో పురుగులు.. అవాక్కైన కస్టమర్..



**బోయిన్ పల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7 :**
సికింద్రాబాద్ తాడ్బండ్ ఆంజనేయస్వామి ఆలయం సెంటర్ పాయింట్ లోని మహావీర్ టిఫిన్ అండ్ మీల్స్ లో ఓ కస్టమర్ కు వడ్డించిన సాంబార్‌లో జలపురుగులు కనిపించిన ఘటన కలకలం రేపింది. టిఫిన్ తింటున్న సమయంలో సాంబార్‌లో చిన్నచిన్న పురుగులు కదులుతున్నట్లు గుర్తించిన కస్టమర్




వెంటనే హోటల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వీడియో తీసినట్లు తెలిపారు. ఘటనపై ఫిర్యాదు అందడంతో కంటోన్మెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారి ఆశిష్ చౌహాన్ హోటల్ లో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో కొన్ని లోపాలు గుర్తించినట్లు, సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు, హోటల్ యజమాని మాట్లాడుతూ తాము సుమారు 30 ఏళ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్నామని, గతంలో తమపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు. సాంబార్ లో జిల్లపురుగు కనిపించిన విషయం వాస్తవమేనని, అది ఎలా జరిగిందో తమకు తెలియదని చెప్పారు. అధికారులు హోటల్‌ను తనిఖీ చేశారని, తమవైపు తప్పిదం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం




చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో కంటోన్మెంట్ పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, స్వీట్ షాపుల్లో ఆహార భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రతపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అయితే, ఒక ఘటన ఆధారంగా మొత్తం హోటళ్లపై ఆరోపణలు చేయకుండా, ప్రతి ఫిర్యాదును ఆధారాలతో పరిశీలించి వాస్తవాలు నిర్ధారించాలని పలువురు సూచిస్తున్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ముడి పదార్థాల నిల్వ, ఫుడ్ లైసెన్సుల వంటి అంశాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ యూత్ ట్రైనింగ్ సెంటర్ లో అవకాశాల కోసం వినతిపత్రం అందజేత

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07/**
స్టేట్,సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు అండగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూత్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహణ నిర్ణయం అందరికీ తెలిసిందే దానిలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉండి వస్తున్న నోటిఫికేషన్స్, ఎలా చదవాలి,గ్రౌండ్ ప్రాక్టీస్ ఎలా చేస్తే మెరిట్ వస్తుంది అనే అనేకరకాల అంశాలను, సమస్యలను పరిష్కరిస్తూ తమదైన శైలిలో విద్యార్థులకు వాట్సాప్ మాధ్యమం ద్వారా ఉచిత ట్రైనింగ్ ఇస్తూ ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా నిస్వార్థంగా ప్రభుత్వం చేయలేని అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసి దాదాపు 200 మంది వరకి ఉద్యోగాలను సాధించడంలో విశేష కృషి చేశారు అని



అలాంటి సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ సభ్యులకు ప్రభుత్వం ఏర్పాటు చేసే యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ఉద్యోగ అవకాశాన్ని,సైనిక గ్రూప్ ద్వారా ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు ఆ సెంటర్లో చదువుకోవడానికి,సంస్థ సేవల ప్రభుత్వం గుర్తించి ఇంకొంతమంది దేశానికి సైనికులను తయారు చేయడంలో మాకు సహకరించాలి అని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి సంస్థ తరపున వినతిపత్రం అందజేయడం జరిగింది దానికి వారు మీరు చేస్తున్న ఈ బృహత్కర కార్యానికి మావంతుగా ప్రభుత్వం ద్వారా,స్వతహాగా సహకరిస్తాము అని మీరు కోరినట్టు ట్రైనింగ్ సెంటర్ లో అవకాశాలను కల్పిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఉద్యోగం చేస్తూనే గ్రామీణ ప్రాంతాల్లోని యువతను తనదైన శైలిలో ప్రోత్సహిస్తు ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దే ప్రసాద్ ముదిరాజ్ ను ఎంఎల్ఏ అభినందించారు. ఈ కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఫౌండర్ ఒ జనరల్ సెక్రటరీ బండారి ప్రసాద్ ముదిరాజ్ గారు,స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రశ్నించే గొంతులను నొక్కడం సిగ్గుచేటు**

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:**




బీజేవైఎం రాష్ట్రయువ మోర్చా సోమవారం రోజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న బీజేవైఎం నాయకులను దొంగల బంధించడం సిగ్గుచేటు. విద్యార్థులకు అందవలసిన ఫీజు రీయింబర్స్మెంట్ మొండి బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ సర్కార్ గద్దె దిగాలి .100 రోజులలో విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం విద్యార్థులకు బకాయిలు చెల్లించకుండా 1000 రోజులలో జరిగిన ఈ అవినీతి పాలనను ప్రజా పాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నదీ. విద్యార్థులకు రావలసిన మొండి బకాయిలను తక్షణమే చెల్లించకుంటే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేవైఎం మండల ప్రెసిడెంట్ పైళ్ళ ప్రశాంత్ హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, పొనగాని సూర్యప్రకాష్, బండారి సాయి, తదితరులు ఉన్నారు.

## పార్టీ ఎమ్మెల్సీలకు విప్ జారీ చేసిన బీఆర్ఎస్

హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ (దీ=దా) త్రీలైన్ విప్ జారీ చేసింది. రేపు (మంగళవారం) సమావేశాలకు తప్పనిసరిగా రావాలని స్పష్టం చేసింది. పార్టీ విధానాల ప్రకారమే చర్చలో మాట్లాడాలని, బిల్లు, తీర్మానం, ఓటింగ్‌లో పార్టీ నిర్ణయానికి అనుగుణంగా




నడుచుకోవాలని విప్ జారీ చేసింది. విప్ ధిక్కరిస్తే.. అనర్హత వేటుకు దారితీస్తుందని స్పష్టం చేసింది. ఇవాళ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యల అంశం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉన్నందున బీఆర్ఎస్ ఈ నిర్ణయం తీసుకుంది.

## కొండలక్ష్మణ్ బాపూజీ విగ్రహా నిర్మాణానికి భూమి పూజ

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ చేనేత మిశ్రమ సహకార సంఘ భవన ఆవరణలో చేనేత సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు . అనంతరం చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ పద్మశాలి జాతిపిత , మాజీ మంత్రి , తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారి చివరి శ్వాస విడిచే వరకు పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం భూమిపూజ నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , చేనేత సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , చేనేత సంఘం డైరెక్టర్లు వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , గుర్రం మల్లేషం , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , ఏలే నిర్మల , ఏలే విశ్వనాథం , సాయిని వెంకటేష్ , ఏలూరి వెంకటేశ్వర్లు , రాపోలు వెంకటేష్ , చేనేత సంఘం ఆకౌటెంట్ వళ్ళందాస్ రమేష్ , చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

## స్పీకర్‌పై ఘోరమైన భాష.. కేసీఆర్ స్పందించాలి: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభ్య సమాజం అసహ్యించుకునే భాష మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. స్పీకర్‌పై అంత ఘోరమైన భాష ఉపయోగించడం సరికాదన్నారు. ఈ ఘటనపై స్పందించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఉందన్నారు. కేసీఆర్ స్పందించకుంటే ఆయనే ప్రేరేపించారన్న అనుమానాలు వస్తాయన్నారు. పార్టీ నేతలతో కలిసి శ్రీధర్‌బాబు మీడియా సమావేశం నిర్వహించారు.

**పోలీసులపై కేటీఆర్ చేయిచేసుకున్నట్లు కనబడుతోంది..**
“సీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి పోలీసులపై దాడి చేశారు. ఓ శాసనసభ్యుడు యూనిఫామ్‌లో ఉన్న వ్యక్తి కాలర్ పట్టుకున్నారు. పోలీసులపై దాడి చేయడం మీడియా ఛానళ్లలో స్పష్టంగా కనిపించింది. పోలీసులపై కేటీఆర్ చేయిచేసుకున్నట్లు కనబడుతోంది. పోలీసు సిబ్బంది గొంతు నొక్కుతున్నట్లు కనిపించింది.

## విద్యార్థుల ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ అసెంబ్లీ ముట్టడి..

**భరత్ గౌడ్ నాయకత్వంలో నిరసన.. భారీగా పాల్గొన్న బీజేపీ శ్రేణులు..**
**నాయకులు, కార్యకర్తల అరెస్ట్.. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు..**






**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7 :**
విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ భరత్ గౌడ్ నాయకత్వంలో బీజేపీ శ్రేణులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ నిరసనలో జిల్లా నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బీజేపీ శ్రేణులు నిరసన కొనసాగించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, విద్యార్థుల ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఇంటెలెక్చువల్ సెల్ కన్వీనర్ శ్రీరామ్ వెంకట్, నందు, హరి, గడ్డం నవీన్, శారద, తార్నాక డివిజన్ బీజేపీ అధ్యక్షులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న ‘చలో హైదరాబాద్’ మహాసభ విజయవంతం చేయాలి:




**టిజిఈజెఏసి**

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 07:**
ఉద్యోగుల హక్కుల సాధనే ధ్యేయంగా సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న“చలో హైదరాబాద్ -- హక్కుల సాధన సభ”ను విజయవంతం చేయాలని టిజిఈజెఏసి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమం, గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిజిఈజెఏసి సెక్రటరీ జనరల్ ధరణికోట భగత్ మాట్లాడుతూ 2వ పిఆర్సీ అమలు, పెండింగ్ 6 డిఎల విడుదల, పూర్తిస్థాయి క్యాష్‌లెస్ ఈహెచ్ఎస్,ఓపిఎస్ పునరుద్ధరణ, పెండింగ్ బిల్లుల చెల్లింపు మరియు జీవో 317 బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్లు కానుకలు కాదని, శ్రమకు తగిన హక్కులని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ పంట సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ కోరారు. సన్న రకాల వరి సాగు చేసే రైతులు వివరాలు నమోదు చేయిస్తేనే క్వింటాలుకు రూ. 500 బోనస్ వర్తిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 30, 2026 చివరి తేదీలోపు ప్రతి రైతు తమ పొలాల వివరాలను నమోదు చేయించుకోవాలని, సందేహాల కోసం రైతువేదికను సంప్రదించాలని సూచించారు.

# గణేశ్ ఉత్సవాలకు సమగ్ర భద్రతా ప్రణాళిక

**- మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు అప్రమత్తంగా ఉండాలి: డీజీపీ సీవీ ఆనంద్**

**- సెప్టెంబరు 14 నుంచి ఉత్సవాలు.. 25న నిమజ్జనం**

**- విద్యుత్తు , ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఉత్సవాల ఏర్పాట్లపై సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి రాష్ట్రంలోని ఎస్ఐలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబరు 14న ప్రారంభమయ్యే ఉత్సవాలు.. 25న గణేశ్ విగ్రహాల నిమజ్జనంతో ముగియనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

### మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో

గణేశ్ మండపాల వివరాలను సేకరించి పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చినట్లు డీజీపీ తెలిపారు. మండపం ఉన్న ప్రదేశం, నిర్వాహకులు, కమిటీ సభ్యులు, నిమజ్జనానికి వినియోగించే వాహనాల వివరాలను అందులో నమోదు చేయాలి. ఎస్‌హెచ్‌వోలకు ప్రత్యేక లాగిన్‌లు ఇచ్చినందున మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సీపీలు, డీసీపీలు, ఎస్పీలు మండపాలను సందర్శించి పాయింట్ బుక్స్‌లో పరిశీలన వివరాలు నమోదు చేయాలని సూచించారు.

### విద్యుత్తు, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

మండపాల వద్ద విద్యుత్తు, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ ఆదేశించారు. విద్యుత్తు, అగ్నిమాపక తదితర శాఖలతో సమన్వయం చేసుకోవాలి. మండపాల వద్ద నిర్వాహకులు స్వచ్ఛంద కార్యకర్తలను ఏర్పాటు చేసుకునేలా చూడడంతోపాటు సీసీ కెమెరాలు, క్యూల నిర్వహణకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

### నిమజ్జన మార్గాలపై ముందస్తు ప్రణాళిక

గణేష్ నిమజ్జనానికి సంబంధించి మార్గాలు, రహదారులు, వంతెనలను ముందుగానే గుర్తించి వాటి సామర్థ్యాన్ని పరిశీలించాలని డీజీపీ సూచించారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలి. భద్రతా చర్యల్లో భాగంగా బాంబు డిస్పోజల్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను అవసరమైన చోట వినియోగించాలని ఆదేశించారు.

### జియో ట్యాగింగ్‌తో పర్యవేక్షణ

మండపాల ప్రాంతాలను జియో ట్యాగింగ్ చేసి భద్రతా ఏర్పాట్ల వివరాలను నమోదు చేయాలని డీజీపీ సూచించారు. జియో ట్యాగింగ్, తనిఖీల వివరాలను టీజీ-కాప్ ప్లాట్‌ఫాంలోనూ అప్‌లోడ్ చేయాల న్నారు.

### కమిటీలతో సమన్వయం

గణేశ్ ఉత్సవ కమిటీలు, శాంతి కమిటీలతో సమావేశాలు నిర్వహించి సమస్యలను ముందుగానే పరిష్కరించాలని డీజీపీ తెలిపారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించాలి. సామాజిక మాధ్యమాలపై నిఘా ఉంచి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై తక్షణమే స్పందించాలని సూచించారు. అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు, ప్రజల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

సమావేశంలో డీజీ టెక్నికల్ సర్వీసెస్ వి.వి. శ్రీనివాసరావు, ఐజీ ఇంటెలిజెన్స్ కార్తికేయ, ఐజీ మల్టిజోన్-1 చంద్రశేఖర్‌రెడ్డి, టీస్పార్క్ ఎస్పీ రూపేష్, ఏఐజీ రమణకుమార్, హైదరాబాద్ డీసీపీ అవినాష్‌కుమార్, డీసీపీ విక్రాంత్‌కుమార్ సింగ్‌తో పాటు ఇతర పోలీసు

# పునరావృత ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలి



హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:
తక్కువ పనితీరు ప్రాంతాలపై 15, 30 రోజుల లక్ష్యాలతో ప్రత్యేక కార్యాచరణ
జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

జలమండలి పరిధిలో తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, కలుషితనీటి ఫిర్యాదులు, క్షేత్రస్థాయి పనితీరు, సిబ్బంది- యంత్రాల వినియోగం, ఆదాయ సమీకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో జేఎండీ మయాంక్ మిట్టల్ కలిసి హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి రీజనల్ ల ఈడీలు, ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి తనిఖీలు, సీవరేజ్ ఓవర్ ఫ్లో, కలుషితనీటి ఫిర్యాదులు, నీటి సరఫరా లేని ప్రాంతాలు, జలాశయాల నీటిమట్టాలు, పెండింగ్ ఫిర్యాదులు, సిబ్బంది పనితీరు, యంత్రాల వినియోగం, ఆదాయ వృద్ధి తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు.

ఒకే ప్రాంతంలో ఒకే సమస్యపై ఫిర్యాదులు పదేపదే వస్తుంటే, ప్రతిసారి తాత్కాలికంగా పరిష్కరించి క్లోజ్ చేయకుండా, వాటి మూల కారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎండీ స్పష్టం చేశారు. ఫిర్యాదును పరిష్కరించడం మాత్రమే లక్ష్యం కాదు.. అదే ఫిర్యాదు మళ్లీ రాకుండా చూడడమే అసలైన లక్ష్యం.. అనే దృక్పథంతో అధికారులు పనిచేయాలని సూచించారు.

అత్యధికంగా, పునరావృతంగా ఫిర్యాదులు నమోదవుతున్న ప్రాంతాలను గణాంకాల ఆధారంగా గుర్తించి, ప్రతి మేనేజర్ తన పరిధిలో సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. తక్కువ పనితీరు ఉన్న ప్రాంతాల్లో 15 రోజులు, 30 రోజుల స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని కొలిచేలా ఫలితాలు సాధించాలని తెలిపారు. మంచి పనితీరు ఉన్న ప్రాంతాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాలని సూచించారు.

తమ ప్రాంత విస్తీర్ణం, కనెక్షన్ల సంఖ్య, పైపుల వ్యవస్థ పొడవు, ఫిర్యాదుల తీవ్రత, స్థానిక పరిస్థితుల ఆధారంగా సిబ్బంది, లైన్‌మెన్లు, లైన్ మేనేజర్లు, యంత్రాల అవసరాలను హేతుబద్ధీకరించాలని తెలిపారు. ఇరుకైన వీధులు, ప్రత్యేక మురుగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాలకు అనువైన యంత్రాలను వినియోగించాలని, యంత్రాలను కేవలం అందుబాటులో ఉంచడం కాకుండా వాటి వాస్తవ వినియోగం, పూర్తయిన పనులు, తగ్గిన ఫిర్యాదుల ఆధారంగా సమీక్షించాలని ఆదేశించారు.

ఫిర్యాదుల గణాంకాలు, ప్రాజెక్టుల వివరాలు, రహదారి పనుల సమాచారాన్ని సమన్వయం చేసి సమస్యాత్మక ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించాలని సూచించారు. ప్రజావాణి సహా అన్ని మార్గాల్లో వచ్చే ఫిర్యాదులను ఏంసీసీకి.. ఒకే పర్యవేక్షణ వ్యవస్థలోకి తీసుకువచ్చి, వాటి పరిష్కార స్థితిని సమగ్ర సమాచార పట్టిక ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

ఒకవేళ వచ్చే నెలలో ఆశించిన మేర వర్షాలు కురవని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సింగూరు జలాశయంలోని నీటి నిల్వలు, సరఫరా పరిస్థితిపై ముందస్తు అంచనా రూపొందించాలని ఎండీ అధికారులను ఆదేశించారు. వర్షాభావం కొనసాగితే సింగూరు నీటిపై ఆధారపడే ఏయే ప్రాంతాల్లో సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉందో గుర్తించి, ఆయా ప్రాంతాలకు ప్రత్యామ్నాయ నీటి సరఫరా కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా అదనంగా అందుబాటులోకి వచ్చే 40 ఎంజీడీల నీటిని సింగూరు.. సింగూరు.. సరఫరా తగ్గే ప్రాంతాలకు మళ్లించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

అవసరమైతే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ కండ్యూట్ మార్గాల వద్ద తాత్కాలికంగా వర్టికల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసి.. అందుబాటులో ఉన్న నీటిని స్థానికంగా శుద్ధి చేసి సమీప ప్రాంతాలకు సరఫరా చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు.

నీటి సరఫరా వ్యవస్థలో జలాశయాల నీటిమట్టాలు, సరఫరా సమయాలు, లో-ప్రెజర్ , సరఫరాలో ఆలస్యాలకు కారణాలను రోజువారీగా పర్యవేక్షించాలని సూచించారు. సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే పరిస్థితిని అంచనా వేసి సరిదిద్దే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జలమండలి ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ఆదాయ సమీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జేఎండీ ఆదేశించారు. వాణిజ్య, గృహ వినియోగ వర్గీకరణ, నీటి మీటర్లు, బిల్లుల డిమాండ్, వసూళ్లు, నమోదు కాని కనెక్షన్లు తదితర అంశాలను గణాంకాల ఆధారంగా విశ్లేషించి ఆదాయ నష్టాలను అరికట్టాలని సూచించారు. రాబోయే నాలుగు నెలల్లో ఆదాయాన్ని 20 శాతం పెంచే లక్ష్యంతో, ప్రతి నెల పురోగతిని సమీక్షించాలని తెలిపారు.

ఈ సమావేశంలో సైబరాబాద్ ఈడీ పంకజ, మల్కాజిగిరి ఈడీ సంతోష్, ఆపరేషన్ డైరెక్టర్లు నారాయణ, ప్రభు, సత్యనారాయణ, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలుమేనేజర్లు, ఐటీ ట్రాన్స్మిషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# 'బద్లావ్ జరూరీ హై' సభ విజయవంతం -- సీపీఐ కేంద్ర కార్యాలయంలో సంబరాలు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7: సీపీఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతమైన సందర్భంగా సీపీఐ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో సంబరాలు నిర్వహించారు.

ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఉప్పరి ఎల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఈటీ నరసింహ, తక్కలపల్లి శ్రీనివాసరావు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఉప్పరి ఎల్లేష్ మాట్లాడుతూ, 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో సీపీఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా ప్రజలు, కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయడం అభినందనీయమన్నారు.

దేశంలో ప్రజా సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ఉపాధి, విద్య, వైద్యం, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమూల మార్పు అవసరమని పేర్కొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు వామపక్ష శక్తులు మరింత ఐక్యంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 'బద్లావ్ జరూరీ హై' నినాదం కేవలం ఒక సభకు పరిమితం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా కొనసాగాల్సిన ప్రజా ఉద్యమానికి నాంది కావాలని ఉప్పరి ఎల్లేష్ ఆకాంక్షించారు.

సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన సీపీఐ జాతీయ నాయకత్వానికి, దేశవ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవైన శంకర్, హేమంతరావు, సీపీఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, ఏఐఎస్ఎఫ్ నాయకులు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఉద్రిక్తత....అసెంబ్లీ' ముట్టడికి యత్నించిన కరీంనగర్ జిల్లా బిజెపి నేతలు..

**కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం , మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అరెస్ట్ .......**

కరీంనగర్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7: రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ "ఫీజు బకాయి - బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం రోజున హైదరాబాదులో ఉండ తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసెంబ్లీ ముట్టడి కోసం కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులను పోలీసులు అడ్డుకుని ముందస్తు అరెస్టులు చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తో పాటు మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, కరివేద మహిపాల్ రెడ్డి , పుప్పాల రఘు , బల్బీర్ సింగ్, అడిచెర్ల రాజు , యువర్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సంఘ నరేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు రాజిరెడ్డి, అనిల్ , చింతం శ్రీనివాస్, హరీష్ , దళిత మూర్చ నాయకులు అనిల్ లతో
పాటు పలువురు ముఖ్య నాయకులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ప్రభుత్వ నిరంకుశత్వానికి ఈ అరెస్టులే నిదర్శనం
బీజేపీ నేతల అక్రమ అరెస్టులపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అణచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సుమారు ?15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడం వల్ల లక్షలాది మంది నిరుపేద విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ప్రభుత్వానికి బకాయలు చెల్లించే ఉద్దేశం ఉందా లేదా అని వారు ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని, విద్యార్థుల బకాయిలన్నీ పూర్తిగా చెల్లించే వరకు తాము వెనకడుగు వేసే ప్రసక్తి లేదని , బీజేపీ లడాయి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

కరీంనగర్లో అసెంబ్లీ కో కన్వీనర్ గుర్రం వెంకటేష్ గౌడ్ అరెస్ట్...
చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదరాబాద్ తరలి వెళు తున్న ఫీజుల బకాయి.. బిజెపి లడాయి కరీంనగర్ అసెంబ్లీ కో కన్వీనర్ గుర్రం వెంకటేష్ గౌడ్ ను కరీంనగర్ పోలీసులు అరెస్టు చేసి , స్టేషన్ కు తరలించారు . ఈ సందర్భంగా గుర్రం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతుకులను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థులకు న్యాయంగా ఇవ్వాల్సిన ఫీజు బకాయిలు చెల్లించకుండా, కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గంగా

## శాసనసభ లో కన్నీరు పెట్టుకున్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7: తెలంగాణ అసెంబ్లీలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చర్చ మధ్యలో చైర్లో ఉండగానే భావోద్వేగురై
కంటతడి పెట్టారు. ఉదయం అసెంబ్లీ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై మధ్యాహ్నం సభలో చర్చ కొనసాగింది. శాసన సభాపతి అని చూడకుండా అసభ్య పదజాలంతో దూషించిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ,సహా పలువురు మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సభాపతికి జరిగిన అవమానం సభ్య సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. నోటితో పలకరానటువంటి భాష వాడిన తాతా మధును డిస్మిస్ చేయాలని కోరారు. ఇక బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తాతా మధు వాడిన భాషను బీజేపీ ఖండిస్తోందని అన్నారు. స్పీకర్ పై అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని వెంటనే బర్తరఫ్ చేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు. ఈ క్రమంలోనే సభ కొనసాగుతున్న సమయంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు.

# సీఎం క్షమాపణ చెప్పాలి

**కాంగ్రెస్ ప్రభుత్వానికే ప్రజలు చావు డప్పు కొడుతున్నారు: బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి**



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం కాదు, ముందుగా పాలనలో పూర్తిగా విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ ముందు చావు డప్పు కొడతామంటున్న కాంగ్రెస్ నాయకులు ముందుగా క్షేత్రస్థాయికి వెళ్లి చూడాలని, అక్కడ ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వానికే చావు డప్పు కొడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.అధికార మత్తులో ఉండి కాంగ్రెస్ నాయకులు ఇంకా మేలుకోలేకపోతున్నారని కల్లూరి రామచంద్ర రెడ్డి విమర్శించారు.ప్రజాసమస్యలపై నిలదీస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు.సభకు వస్తున్న మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీత లక్ష్మారెడ్డి చీర కొంగు లాగి ప్రవర్తించిన పోలీసులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా అణచివేత ధోరణి వీడి, ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని, లేని పక్షంలో ప్రజల నుంచి తీవ్ర నిరసనలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు07:
తెలంగాణ అసెంబ్లీ వద్ద సోమవారం రోజు అసెంబ్లీ
స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని దానికి సహకరించిన కేటీఆర్,హరీష్ రావులను అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయాలని ఆత్మకూరు (ఎం)మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి డిమాండ్ చేశారు.ఇకపై ఏ శాసనసభ్యుడు కూడా ఇలాంటి భాష వాడకుండా కఠిన చట్టం తీసుకురావాలి అని వ్యక్తిగత దూషణలు చేసే వారిపై జీవితాంతం రాజ్యాంగ పరమైన పదవులకు అనర్హుడయ్యే విధంగా చట్టాలు రావాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.స్పీకర్ పదవి అనేది రాజ్యాంగ పదవి దానిని అవమానించడం అంటే తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ధసాని సిద్దులు గౌడ్ ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడె నగేష్ పి ఎ సి ఎస్ డైరెక్టర్ పోతాగని మల్లేశం గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తండ శ్రీశైలం గౌడ్ భాష బోయిన పాపయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్ కొరటికల్ ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజులు అభివృద్ధి సంబరాలులో పాల్గొన్న వైస్ చైర్మన్ జూపల్లి



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఆశుపాక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆసుపక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకుల సమక్షంలో వెయ్యి రోజుల పాలన పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చిన ఈ. కార్యక్రమానికి మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్,జూపల్లి రమేష్ బాబు హాజరై ప్రసంగించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు చౌకబారు విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అయితే కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసిన తర్వాత కూడా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విమర్శలకు మాటలతో కాదు.. అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతున్నామని స్పష్టం చేశారు.
ఏ పార్టీ అధికారంలో ఉన్నా తాము చేసిన అభివృద్ధిని, తీసుకొచ్చిన నిధులను ప్రజలకు చెప్పుకునే హక్కు ఉంటుందని, కానీ నిధులు తీసుకురాకుండా కేవలం విమర్శలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. తాము తీసుకొచ్చిన నిధులు, జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే ఉన్నాయని పేర్కొన్నారు.
అశ్వారావుపేట నియోజకవర్గంలో గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు చేయని స్థాయిలో ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రమేష్ బాబు అన్నారు. ఓసీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఏమాత్రం తీసిపోని విధంగా జారే ఆదినారాయణ అభివృద్ధి చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు.
అశ్వారావుపేట మండలంలో రోడ్ల విస్తరణకు దాదాపు రూ.40 కోట్ల నిధులు మంజూరు చేయించి, రోడ్ల విస్తరణ పనులను కళ్లకు కట్టినట్లు చేపట్టారని తెలిపారు. గతంలో సమస్యలుగా ఉన్న రహదారుల పరిస్థితిని మార్చే దిశగా పనులు జరుగుతున్నాయని అన్నారు.
అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాదాపు రూ.36 కోట్లతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించే వారు ఒక్కసారి ఆసుపత్రికి వెళ్లి పనులను పరిశీలించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు దాదాపు పది మంది వైద్యులను అందుబాటులోకి తీసుకురావడంలో ఎమ్మెల్యే జారే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.
పట్టణంలో చేపడుతున్న మధ్య దీపాల ఏర్పాటు పనులు కూడా ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయని చెప్పారు. మున్సిపాలిటీగా ఏర్పడకముందు పేరాయిగూడెం పంచాయతీ పరిధిలోనే దాదాపు రూ.4 కోట్లతో మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మించినట్లు వివరించారు.
ఇక గురుకుల పాఠశాల, సమీకృత పాఠశాల నిర్మాణానికి దాదాపు రూ.200 కోట్ల నిధులను మంత్రుల సహకారం, ముఖ్యమంత్రి దీవెనతో తీసుకువచ్చి పనులు వేగంగా కొనసాగిస్తున్నామని రమేష్ బాబు తెలిపారు. విద్య, వైద్యం, రహదారులు, మౌలిక వసతుల రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని అన్నారు.
వెయ్యి రోజుల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసిన తర్వాత కూడా చౌకబారు విమర్శలు చేయడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని రమేష్ బాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. మాటలతో రాజకీయాలు చేసే వారికి పనులతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. ఈ.
కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, సర్పంచ్ సోడేశీ ఆదిలక్ష్మి, కౌన్సిలర్లు మిండ హరిబాబు, దివాకర్, నారాయణపురం ఉపసర్పంచ్ ఆకుల శ్రీను, బండి చెన్నారెడ్డి, అల్లాడి రామారావు, నాగ కిషోర్, మనోహర్, చిన్నంశెట్టి నాగేంద్రరావు, పసుపులేటి నరేష్, వీర్నాల నాగు, ఎస్కే కరీం. పరిటాల సందీప్,మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళలు,

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ భగ్గుమన్నది.ప్రజావాణిలో వినతిపత్రం





**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు ఆమనగల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఆమనగల్లు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ ఎనమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎంపీడీఓకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.
అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యుడు, కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.
ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీలు, రైతులకు రైతుబంధు--రైతుభరోసా, నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.
ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించిన జైపాల్ యాదవ్, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో రాంనుంతల సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, కౌన్సిలర్లు నాగిళ్ళ జగన్, దుద్దు ఆంజనేయులు, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, ఎంగళి రఘు, సైదులు గౌడ్, చుక్క నిరంజన్, కమటం వెంకటయ్య, వస్పుల సాయిలు, లండం యాదయ్య, రమేష్ నాయక్, దేరంగుల వెంకటేష్, కొమ్ము ప్రసాద్, రాముల మహేష్, మహేష్ నేత, పుల్లారెడ్డి శ్రీశైలం, మాలేపల్లి పరమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన


**•కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి. నారాయణరెడ్డి. తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు శాసనసభ గౌరవానికి అవమాన కరమని ఆయన పేర్కొన్నారు.రాజకీయ విభేదాలు ఉండవచ్చు, విధానాలపై విమర్శలు చేయవచ్చు, కానీ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదని అన్నారు.ప్రత్యేకించి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ ఆయనను అవమానించేలా మాట్లాడటం అత్యంత ఆందోళనకరమన్నారు.దళితులు ఉన్నత విద్యను అభ్యసించి,ఉన్నత స్థాయికి ఎదిగి,అత్యున్నత పదవులు అలంకరించినప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకర వ్యవహారశైలి ఇంకా కొనసాగడం దురదృష్టకరమన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ దళితుల పట్ల ఇలాంటి మానసిక వివక్ష కొనసాగడం బాధాకరమని కసిరెడ్డి నారాయణరెడ్డి . అన్నారు.రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవం కల్పించినప్పటికీ, దళితులు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వారిని చిన్నచూపు చూసే మనస్తత్వం కొనసాగడం సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశమన్నారు.ఒక దళితుడు అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి అవమానకర వ్యాఖ్యలకు గురికావడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని,దళిత సమాజం పట్ల ఉన్న వివక్షపూరిత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రజాప్రతినిధులు తమ హోదా బాధ్యతలను గుర్తించి మాట్లాడాలని, పరస్పర గౌరవాన్ని పాటించాలని సూచించారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు.సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పీకర్ .ఎమ్మెల్యే కోరారు.

# ఫీజు పునఃచెల్లింపు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**•జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**





**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
ఫీజు పునఃచెల్లింపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలోని విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు పునఃచెల్లింపు బకాయిలను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.14 వేల కోట్ల ఫీజు పునఃచెల్లింపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు మనాల కిషన్, ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దువ్వాక శివ మహారాజ్, సంయుక్త కార్యాచరణ కమిటీ జగిత్యాల నియోజకవర్గ బాధ్యులు మ్యడాబోయినీ రాజారాం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, శ్యామ్ సుందర్, బింగి అరుణ్ నేత, జలజ, సామ్రాట్, గంగాధర్, ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకపాక కొటేష్, ధర్మ సమాజ్ పార్టీ కోశాధికారి ఉపేంద్ర మహారాజ్, కార్యదర్శి బాలే అశోక్, బాబు మహారాజ్, తిరుపతి, ప్రణీత్, గంగరాజం, రమేష్ జానీ, పోచరాజు, ప్రశాంత్, బీర్పూర్

# కొత్త తండా కాంగ్రెస్ నాయకులు కొర్ర వాల్‌సింగ్-పద్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనవిజయం




**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
తుర్కయంజాల్‌లోని కెపిఆర్ఎస్ అచల రేట్రేయాయ్‌లో నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర వాల్‌సింగ్ – పద్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ మహోత్సవం అత్యంత వైభవంగా మరియు కన్నులపండువగా జరిగింది.
ఈ శుభకార్యానికి ఆర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన వధూవరులను అక్షితలు వేసి ఘనంగా ఆశీర్వదించారు. వారి వెంట కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ వేడుకలో కొత్త తండా గ్రామ సర్పంచ్ పాత్లావత్ నందు నాయక్, వార్డు మెంబర్లు దేష్య నాయక్, కొర్ర దస్రు నాయక్, మరియు ఇతర ముఖ్య నాయకులు వడ్త్యా తిరుపతి, అంజయ్య, లక్ష్మణ్, ఠాకూర్, శంకర్, మోతిలాల్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేశారు. అతిథుల రాకతో వేదిక ప్రాంగణంలో సందడి నెలకొంది.

# చింతగూడ రోటి గూడ రైతుల కష్టాలు తీరేది ఎన్నడు



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
సెప్టెంబర్ 7 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ రోటి గూడ గ్రామాలకు వచ్చే 18వ తూము నుండి చింతగూడ మీదగా వెళ్లే కాలువలో గత రెండు సంవత్సరాలుగా తూటుతీగా పిచ్చి మొక్కలతో కాలువ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉండడంతో చింతగూడ రోటి గూడ రైతులకు పొలాలకు నీరందకుండా కాలువకు గండ్లు పడుతూ నీరు వృధాగా వెళ్ళిపోతున్నప్పటికీ నీటిపారుదల శాఖ అధికారులు చూస్తూ పబ్బం గడుపుతున్నారని రైతులు ఆగ్రహం చేస్తున్నారు గత రెండు సంవత్సరాలుగా వారి కండ్లకు పిచ్చి మొక్కలు కాలువలో కనబడటం లేదా అని అధికారులను అడుగుతున్నారు మరి నీటిపారుదల శాఖ అధికారులు అసలు ఉద్యోగం చేస్తున్నారా లేక ఇండ్లలోనే కూర్చుంటున్నార అనే కోణంలో గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంత జరిగిన ఇన్ని లక్షల రూపాయలు జీతాలు తీసుకొని వీరు రైతులకు నీరు అందకుండా కాలువల పూడికను తీయకుండా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారు తెలిసి రావడం లేదని ఇప్పటికైనా ఉన్నత అధికారులు వీరిపై దృష్టి సారించి ఇక్కడ ఉన్న అధికారులను తొలగించి సక్రమంగా డ్యూటీ చేసే అధికారులను నియమించాలని ఈ రెండు గ్రామాల ప్రజలు మంచిర్యాల జిల్లా కలెక్టర్ మరియు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను కోరుచున్నారు

## సొంత రైతుల ఖర్చులతోనే కాలువలోని పూడిక తీసుకున్న రైతులు

వరి నాట్లు వేసుకొని నీరు అందక పొలాలన్నీ ఎండు ముఖం పట్టడంతో రైతుల ముఖంలో కన్నీళ్లు తప్ప ఏమి కనబడడం లేదని అధికారులు ముందే గమనించి కాలువలోని పిచ్చి మొక్కలను తొలగించి ఉంటే రైతులకు ఇంత ఇబ్బంది కలిగేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈరోజు ఒక జెసిబి తీసుకొచ్చి సుమారుగా 50 నుండి 60 వేల రూపాయలు పెట్టి రైతులే కష్టపడి పిచ్చి మొక్కలను తొలగిస్తూ ఉంటే ఆ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొన్న. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**

**దేవుని పడకల్ ఆలయ అభివృద్ధికి రూ. 2,30,000/-(రెండు లక్షల ముప్పై వేలతో) సహకారం.**

దేవుని పడకల్ , మరియు పడకల్ గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉ టాస్క్ సి. ఓ .ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని పడకల్ గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కోసం రూ.2,30,000/- (రెండు లక్షల ముప్పై వేల రూపాయలతో)ముఖ్యంగా ఆలయానికి అవసరమైన గ్రిల్స్‌తో పాటు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో రెండు గ్రామాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, దేవుని పడకల్ మరియు పడకల్ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సునీత డోకూరి ప్రభాకర్ రెడ్డి, కానుగుల అనిత మల్లేష్, ఉప సర్పంచ్ అంబటి వెంకటేశ్, మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్, వార్డు సభ్యులు స్వామి గౌడ్, సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య, నరసింహ లతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ



**త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
ముక్కెర సతీష్ కుమార్
మెట్పల్లి: జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి లిబర్ల సూరి, లిలిబర్ల వంశీ -- ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్‌లి ఆధ్వర్యంలో ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ కా ర్య క్ర మా న్ని నిర్వహించారు.
మెట్పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లివన మహోత్సవంలి కార్యక్రమంలో భాగంగా సోమవారం మెట్పల్లి పట్టణంలోని ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు.
కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో లిమెట్పల్లి మున్సిపల్ అధ్యక్షులు లంక శ్రీకాంత్, ఎర్ర మణిదీప్, తాండ్ర శ్రీనివాస్‌లి తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం సెప్టెంబర్ 08, 2026
www.trinetnews.com

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి,

•రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా,

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
జిల్లాలో చేపట్టిన ఎస్. ఐ. ఆర్, ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్–2026 లో భాగంగా జిల్లాలో 1 లక్షా 70 వేల మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులు జనరేట్ చేయడం జరిగిందని, జనరేట్ చేసిన 1 లక్షా 10 వేల నోటీసులు పంపిణీ చేసి, మిగిలిన 60 వేల నోటీసులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3 ఈ.ఆర్.ఓ. లు, 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు, అదనంగా కేటాయించబడిన 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు ఎస్ ఐ ఆర్ సంబంధిత క్లెయిమ్స్ ఉ అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల



ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నోటీసుల జారీ, సంబంధిత డాక్యుమెంట్ల సమర్పణ తదితర అంశాలపై మరొకసారి శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎ.ఎస్.డి. జాబితాను సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లకు అందించాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు జారీ అయిన ఓటర్లు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి ఎ ఈ ఆర్ ఓ లు, అదనపు ఎ ఈ ఆర్ ఓ లతో ఎస్ ఐ ఆర్– 2026 ప్రక్రియను ఎలాంటి



పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్ లకు నియమ నిబంధనలపై శిక్షణ నిర్వహించాలని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎ ఎస్ డి జాబితాను సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ కు ప్రతిరోజు కొంత సమయం ప్రత్యేకంగా కేటాయించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ నిబంధనలను అనుసరించి త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అంతకుముందు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా ను జిల్లా కలెక్టర్, అదనపుశ్రీ కలెక్టర్(స్థానిక సంస్థలు), ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నస్పూర్ లో గల 250, 251, 252, 253 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,

# సబితారెడ్డి ని అడ్డుకోవడం దుర్మార్గం

•ప్రజల తరపున ప్రశ్నించేందుకు వెళ్తే అడ్డుకుంటారా?
•బీఆర్ఎస్ నేత సామ మహేందర్‌రెడ్డి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
ప్రజా సమస్యలను శాసనసభలో ప్రస్తావించి, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం సెక్రటరీ సామ మహేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకు



అవమానకరమన్నారు.
అసెంబ్లీ ప్రజల సమస్యలను చర్చించే పవిత్రమైన వేదిక అని, అక్కడ ప్రజల తరపున ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులనే అడ్డుకోవడం ఏ ప్రజాస్వామ్యమని సామ మహేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతును అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.
ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మహిళా ఎమ్మెల్యే పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు మరింత బాధాకరమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.
సబితా ఇంద్రారెడ్డిని అవమానించిన ఘటనకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో వారి బాధ్యత కూడా అని సామ మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి .చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం యాపల్ ప్రాంతానికి చెందిన గాజుల ఈశ్వరి తన భర్త చనిపోయారని, దినసరి కూలీగా పనిచేస్తూ తన పిల్లలను పోషించుకుంటున్నానని నిరుపేద అయిన తనకు రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం తెలంగాణ నగర్ కు చెందిన బి.కస్తూరి తన ఇంటి ముందు ఉన్న విద్యుత్ స్తంభానికి ఏర్పాటుచేసిన సపోర్టు వైరు ప్రమాదకరంగా ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన



గడ్డం ముకుందర్ రెడ్డి తనకు గల వ్యవసాయ భూమిని ఎల్లంపల్లి ప్రాజెక్టులో రికార్డు నుండి తొలగించారని, రైతుబంధు, రుణమాఫీ రాకపోవడంతో నష్టపోతున్నానని, రికార్డులు సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కల్లు సునీత తాను నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన పూసం రత్నబాయి తాను జి.ఎన్.ఎం. పూర్తి చేశానని, చందారం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తల సేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ తమ దరఖాస్తులో ప్రతినెల 1 వేయి యూనిట్ల రక్తం సేకరించే




విధంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వార్షిక రక్తదాన క్యాలెండర్ రూపొందించడంతో పాటు ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం విద్యానగర్ కు చెందిన మాచర్ల చైతన్య తాను విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్నానని, ఆర్డర్ కాపీ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో ఆరోగ్యకరమైన మాతృత్వానికి అంగన్వాడీల భరోసా.

•బిజీకొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతం.. గర్భిణులకు పోషకాహారంపై అవగాహన.
•భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
పోషకాహార వారోత్సవాల్లో భాగంగా బిజీకొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణికి అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణుల ఆరోగ్యం, తల్లీబిడ్డల సంక్షేమం పట్ల అవగాహన కల్పించడమే



లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది గర్భిణులకు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలను సాధిస్తారని, ఈ దశలో పోషకాహారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య, అంగన్వాడీ టీచర్ వి. శైలజ, ఆశా వర్కర్, పాఠశాల ఉపాధ్యాయురాలు, గర్భిణులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణికి సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, ఆరోగ్యకరమైన మాతృత్వం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. పోషకాహార వారోత్సవాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# స్పీకర్ ను అవమానిస్తే సహించం వైస్ చైర్ పర్సన్

## జూపల్లి ఘాటు వ్యాఖ్యలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్‌ను అవమానించేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ జూపల్లి రమేష్ బాబు అన్నారు. అశ్వారావుపేటలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్పీకర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. తాతా మధు వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి సభా నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలని జూపల్లి రమేష్ బాబు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి, శాసనసభ గౌరవానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, సభా గౌరవాన్ని కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తుమ్మ రాంబాబు, కౌన్సిలర్లు మిండా హరిబాబు, నార్లపాటి దివాకర్, అల్లాడి రామారావు, కాంగ్రెస్ నాయకులు బండి చెన్నారెడ్డి, నారాయణపురం ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, ఆసుపాక యువ నాయకులు ఎస్కే కరీం, వీరనాల నాగు, నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సీహెచ్

# వరి ధాన్యం కొనుగోలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి,

•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
వానాకాలం 2026–27 సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కొరకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మెప్మా, డి సి ఎం ఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ వానాకాలం 2026– 27 కు సంబంధించి జిల్లాలో అవసరమైన గోదాములను గుర్తించి సిద్ధం చేయాలని, సంబంధిత ఏజెన్సీ లతో సన్నాహక సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశాలలో చదునుగా ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేసేలా చూడాలని, జిల్లాలో అక్టోబర్ 1వ తేదీ నాటికి



సంబంధిత ఏజెన్సీలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలని, అక్టోబర్ 1వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పి సి ఎస్ ఎ పి అప్లికేషన్ లో 16 ప్రశ్నలకు రియల్ టైం ఫోటోస్ నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల రీ కన్ఫేషన్ త్వరితగతిన పూర్తి చేయించాలని, వానాకాలం సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆన్ లైన్ ప్రకారం ట్రక్ షీట్స్ జనరేషన్, గోనె సంచుల నిర్వహణ, లారీలకు జియో టాగింగ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలనీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి,





•రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
ఎస్.ఐ.ఆర్, లో భాగంగా నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు , ఎ.ఈ.ఆర్.ఓ లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ జాబితాకు సంబంధించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, నోటీసుల జారీ అనంతరం భారత ఎన్నికల సంఘం ద్వారా పేర్కొనబడిన డాక్యుమెంట్ల ద్వారా పరిశీలన చేసే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత ఈ.ఆర్.ఓ. లు కార్యాచరణ ప్రకారం హియరింగ్ నిర్వహించి సరైన డాక్యుమెంట్లను మాత్రమే పోర్టల్ లో నమోదు చేసేలా చూడాలని, జిల్లా ఎన్నికల అధికారులు తమ లాగిన్ లో త్వరగా క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ సంబంధిత హెల్ప్ డెస్క్ లను జిల్లా స్థాయిలో, ఈ.ఆర్.ఓ. కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు అందించిన వెంటనే సమర్పించవలసిన డాక్యుమెంట్లపై ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 70 శాతం నోటీసులు అందించడం జరిగిందని, మిగిలిన నోటీసులు కూడా త్వరలోనే పూర్తిగా అందిస్తామని తెలిపారు. హియరింగ్ కార్యాచరణ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, ఓటర్లు సరైన డాక్యుమెంట్లు సమర్పించేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్ ఉన్న నో మ్యాపింగ్, అనామోలీస్ సంబంధిత ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 17 దరఖాస్తుల స్వీకరణ.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:**
పినపాకమండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ 9, పంచాయతీరాజ్ 3, గృహ నిర్మాణశ 3, ఇరిగేషన్ 1, అటవీ 1, వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై 17 దరఖాస్తులను అధికారులకు అందజేశారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ సమస్యల పరిష్కారానికి



చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తుదారులకు అధికారులు రసీదులను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు, అధికారులకు మధ్య సమస్యల పరిష్కారానికి ఉపయోగకరమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు .

| SENSEX | NIFTY | NIFTY BANK | NIFTY IT | CRUDE OIL (BRENT) |
|---|---|---|---|---|
| 76,132.81 | 23,779.15 | 51,342.20 | 36,812.75 | $97.00 |
| ▼ 382.62 (-0.50%) | ▼ 118.55 (-0.50%) | ▼ 203.40 (-0.39%) | ▼ 142.30 (-0.38%) | ▲ 1.12% |

## షేర్ మార్కెట్‌లో నేడు నష్టాలు...

# సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కీలక స్థాయిలకు పతనం




సెన్సెక్స్ 76,132.81 పాయింట్లు, 382.62 పాయింట్లు (-0.50%) తగ్గి ముగిసింది. నిఫ్టీ 23,779.15 పాయింట్లు, 118.55 పాయింట్లు (-0.50%) నష్టపోయింది.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఒత్తిడికి గురయ్యాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్, నిఫ్టీ రోజంతా నష్టాల్లోనే పయనించాయి. ఫలితంగా ప్రధాన రంగాలు నష్టాల్లో ముగిశాయి.

### నష్టాలకు కారణాలు:

- క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం
- అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు
- వడ్డీ రేట్లు పెరుగుతున్నాయనే అంచనాలు
- విదేశీ పెట్టుబడిదారుల విక్రయాలు

## అంతర్జాతీయంగా చమురు ధరల ఉద్ధృతి:

# ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలతో.. ప్రపంచ మార్కెట్లో ఆందోళన




అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి వద్ద పరిణామాలు ప్రపంచ వ్యాప్తంగా చమురు సరఫరాపై అనిశ్చితి సృష్టిస్తున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర ప్రస్తుతం వి97 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## భారత బంగారం మార్కెట్‌పై ఒత్తిడి:

# ప్రపంచ అనిశ్చితితో బంగారం ధరల భవిష్యత్తు ఆందోళన



- అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి
- డాలర్ బలపడటం ప్రభావం
- స్వల్పకాలికంగా సవరణ దశలో
- పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలి

ప్రపంచ మార్కెట్లో పెరుగుతున్న అనిశ్చితి, అమెరికా వడ్డీ రేట్లపై స్పష్టత లేకపోవడంతో పసిడి మార్కెట్ తీవ్ర ఒత్తిడికి గురైంది. స్వల్పకాలికంగా దిద్దుబాటు కనిపిస్తున్నప్పటికీ, సురక్షితమైన పెట్టుబడిగా బంగారం వైపే పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారని నిపుణులు చెబుతున్నారు.

## బిజినెస్

# దీపా జ్యువెలర్స్ ఐపీఓ సెప్టెంబర్ 8న లిస్టింగ్




**సబ్‌స్క్రిప్షన్‌కు విశేష స్పందన.. గ్రే మార్కెట్ ప్రీమియం 23.5**

- ఐపీఓకు భారీ డిమాండ్
- మొత్తం సబ్‌స్క్రిప్షన్ 130 రెట్లు దాటింది
- గ్రే మార్కెట్ ప్రీమియం సుమారు 23.5
- సెప్టెంబర్ 8న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్




ఇటీవల ముగిసిన దీపా జ్యువెలర్స్ ఐపీఓకు పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. రీటైల్, క్యూఐబీ కేటగిరీల్లో రికార్డు స్థాయిలో సబ్‌స్క్రిప్షన్ నమోదైంది.

## ప్రపంచం

# ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు.. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు

**ప్రపంచ ఇంధన సరఫరా, ద్రవ్యోల్బణంపై తీవ్ర ప్రభావం**



- హోర్ముజ్ జలసంధి వద్ద కఠినమైన పర్యవేక్షణ
- చమురు సరఫరాలో అంతరాయం భయం
- ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదల
- ద్రవ్యోల్బణంపై మళ్లీ ఒత్తిడి

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి. హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారా జరిగే ప్రపంచ చమురు రవాణా నిలిచిపోతే, అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు తీవ్రంగా పెరిగే అవకాశం ఉంది.

> "ప్రపంచ ఇంధన భద్రతకు హోర్ముజ్ జలసంధి అత్యంత కీలకమైనది..."

## ప్రపంచం

### ఉక్రెయిన్ అంశంపై అమెరికా దౌత్య బృందం కీవ్‌ను విడిచిపెట్టింది

# కీవ్‌ను విడిచిపెట్టింది

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దిశగా ఇంకా పురోగతి లేదు**



- గాలిరక్షణ (ఎయిర్ డిఫెన్స్) సహాయం
- శీతాకాల ఇంధన, రక్షణ ప్యాకేజీపై చర్చలు
- రష్యా దాడులపై ఆందోళన
- శాంతి చర్చల్లో మళ్లీ పురోగతి లేదు

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అమెరికా దౌత్య బృందం పర్యటించింది. రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని ముగించేందుకు ఇరుపక్షాల మధ్య సమగ్ర చర్చలు జరిగాయి. ప్రధానంగా వైమానిక దాడుల నిరోధక వ్యవస్థలు, చలికాలంలో ఇంధన సరఫరా భద్రతపై చర్చించారు.

## మారుతీ సుజుకీ షాక్..

# మళ్లీ ధరల పెంపు



ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ తన వినియోగదారులకు మళ్లీ ధరల షాక్ ఇచ్చింది . ఎంపిక చేసిన కొన్ని మోడళ్లపై రూ.20 వేల వరకు ధరలను పెంచుతున్నట్లు కంపెనీ ప్రకటించింది. సవరించిన ధరలు సెప్టెంబర్ నుంచే అమల్లోకి వస్తాయని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ముడిసరుకుల ధరలు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని తెలిపింది. కాగా.. ఈ ఏడాది మే నెల నుంచి మారుతీ సుజుకీ కార్ల ధరలు పెరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

"గత కొన్ని నెలలుగా వ్యయాన్ని నియంత్రించి ధరలను అందుబాటులోనే ఉంచేందుకు ప్రయత్నించాం. కానీ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ప్రతికూల ఆర్థిక పరిస్థితుల వల్ల అనివార్యంగా ధరలు పెంచాల్సి వస్తోంది. ఎంపిక చేసిన మోడళ్ల ధరలను రూ.20 వేల వరకు పెంచాం" అని కంపెనీ వెల్లడించింది. వినియోగదారులపై ఈ భారం సాధ్యమైనంత తక్కువగా ఉండేలా చూసుకుంటామని తెలిపింది. మారుతీ సుజుకీ ప్రస్తుతం ఎస్-ప్రెస్సో వంటి ఎంట్రీలెవల్ మోడళ్ల నుంచి ప్రీమియం యుటిలిటీ వెహికల్ అయిన ఇన్విక్టో వరకు పలు మోడళ్లను విక్రయిస్తోంది.

# ‘మహేంద్రగిరి వారాహి’...

## ద్వితీయార్ధం దుమ్ముదులిపేస్తుంది



“మంచి కథా బలమున్న సినిమా ‘మహేంద్రగిరి వారాహి’. ఇది కచ్చితంగా బాగా ఆడుతుంది.. పెద్ద హిట్ కాబోతుంది” అన్నారు కథానాయకుడు అఖిల్. సుమంత్, ఐశ్వర్య రాజేశ్ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ సినిమాని సంతోష్ జాగర్లపూడి తెరకెక్కించారు. లక్ష్మణ్, కలిపు మధు నిర్మించారు. సిద్ధు జొన్నలగడ్డ, మీనాక్షి గోస్వామి, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. హీరో అక్కినేని అఖిల్, సిద్ధు జొన్నలగడ్డ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ.. “ఈరోజుల్లో కమర్షియల్ సినిమా అంటే నాన్ కమర్షియల్ సినిమా. కంటెంట్‌ని నమ్మి.. దాన్ని బాగా తీసి థియేటర్‌లోకి తీసుకురావాలి. నేను చిన్నప్పటి నుంచి సుమంత్ ఒళ్లో పెరిగాను. నేను ఇంట్లో అమ్మానాన్నలతో చెప్పలేని ప్రతి విషయాన్ని.. ఆయనకే చెప్పేవాడ్ని.. అడిగేవాడిని. తనెప్పుడూ ఒక్కసారి కూడా నన్ను కాదనలేదు. తను నాపై చూపిన ప్రేమకి ఎప్పుడూ రుణపడి ఉంటా. సిద్ధు ఓవైపు హీరోగా హిట్లు కొడుతూ.. ఇలాంటి నిజాయతీతో కూడిన కంటెంట్ సినిమాకి అండగా నిలవడం అభినందనీయం. సంతోష్ ఈ సినిమాకి ప్రాణం పెట్టేశాడు. ఇది ఇవాల్టి సినిమా. ఇంత మంచి చిత్రాన్ని తీసుకొచ్చినందుకు దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. ఇది కచ్చితంగా అందరికీ నచ్చుతుంది” అన్నారు. “ఈ సినిమాలో ప్రతి ఆర్టిస్ట్ నటించలేదు.. జీవించారు. ఈ చిత్రంతో అనూప్ రూబెన్స్ 2.ఓని చూస్తారు. సిద్ధు జొన్నలగడ్డ పోషించిన పాత్ర వల్ల ఈ సినిమా మరో స్థాయికి వెళ్లింది” అన్నారు దర్శకుడు సంతోష్.కథానాయకుడు సుమంత్ మాట్లాడుతూ.. “ఈ సినిమా చేస్తున్నప్పుడు ఏదో ఓ తెలియని శక్తి మా వెనకుండి మమ్మల్ని నడిపిస్తుందన్న నమ్మకం ఉండేది. అదిప్పుడు అందరికీ కనిపిస్తోందని నమ్ముతున్నా. సెప్టెంబరు 11న మా కష్టాన్ని చూడబోతున్నారు. దీనిపై మేము చాలా నమ్మకంగా ఉన్నాం. ఫస్ట్‌హాఫ్ కన్నా సెకండాఫ్ దుమ్ము దులిపేసేలా ఉంటుంది. ప్రీక్లైమాక్స్, క్లైమాక్స్ తప్పకుండా అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ చిత్రానికి సిద్ధు జొన్నలగడ్డ పాత్ర చాలా కీలకంగా నిలుస్తుంది. ఇందులో నాకు.. తనకీ మధ్య వచ్చే ఎపిసోడ్ ఆకర్షణగా నిలుస్తుంది” అన్నారు. “నిర్మాత మధు వల్లే నేనీ చిత్రంలో భాగమయ్యా. ఈ సినిమా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దర్శకుడు చెప్పింది చెప్పినట్లు తీశారు. కచ్చితంగా అందరికీ నచ్చుతుంది” అన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం, అలీ, లక్ష్మణ్, మధు, అనూప్ రూబెన్స్, కాసర్ల శ్యామ్, వెనిగళ్ల రాంబాబు, మంజు భార్గవి, జెస్సీ గిఫ్ట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక కొత్త ప్రయాణం



వైవిధ్యమైన కథలు, పాత్రలతో దక్షిణాదిలో మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది కథానాయిక ప్రియాంక మోహన్. గతేడాది ‘ఓజీ’ సినిమాతో తెరపై మెరిసిన ఈమె.. ఇప్పుడు మరో కొత్త చిత్రాన్ని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆమె, కథానాయకుడు జై ప్రధాన పాత్రల్లో ఓ సినిమాలో నటిస్తున్నారు. దీనికి ఎంఎస్ ఆనందన్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటిస్తూ... సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది ప్రియాంక. “ఒక ఉత్కంఠభరితమైన కొత్త ప్రయాణం మొదలవుతోంది” అనే వ్యాఖ్యను జోడించింది. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని క్రైమ్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్నట్లు, త్వరలో నటీనటులకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడించనున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి. ఇందులో యోగిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు.

## హార్దిక్ పాండ్యతో డేటింగ్.. ట్రోల్స్‌పై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన నటి



టీమ్ ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాతో తాను డేటింగ్‌లో ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై సీనియర్ నటి అమీషా పటేల్ తీవ్రంగా స్పందించారు. ముంబయిలో ఇటీవల జరిగిన ఓ వేడుకలో హార్దిక్ భుజంపై అమీషా చేయి వేసి పలకరించిన వీడియో వైరల్ కావడంతో, వారిద్దరి మధ్య రిలేషన్ ఉందంటూ ఒక నెటిజన్ పోస్ట్ చేసిన వీడియోపై ఆమె రిప్లై ఇచ్చారు.“నీకు గర్ల్‌ఫ్రెండ్ లేదని అర్థమవుతోంది. అందుకే ఒక అమ్మాయి సాధారణంగా పలకరించినా అందులో తప్పు వెతుకుతున్నావు. ఆప్యాయంగా చేయి వేసినా కూడా దాన్ని లవ్, డేటింగ్ అని భావిస్తున్నారు. ముందు నువ్వు ఒక గర్ల్‌ఫ్రెండ్‌ని వెతుక్కో, ఆ తర్వాత ఇలాంటి ఊహాగానాలు ప్రచారం చేయచ్చు” అని ఆమె ఘాటుగా సమాధానమిచ్చారు. తన స్నేహితులను హార్దిక్‌కు పరిచయం చేయడానికి మాత్రమే తాను అక్కడికి వెళ్లానని స్పష్టం చేశారు. ఇప్పటికే హార్దిక్ పాండ్యా నటి మహీకా శర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల కూడా వీరిద్దరూ ఓ ఖరీదైన కారులో ఔటింగ్‌కు వెళ్లిన వీడియోలు వైరల్ అయ్యాయి.

## అలియా ప్రేమయుద్ధం ముగిసింది




‘ఆల్ఫా’తో ఇటీవలే గూఢచారి పాత్రలో తెరపై సాహసాలు చేసింది బాలీవుడ్ కథానాయిక అలియా భట్. ఇప్పుడామె ప్రేమికురాలిగా అలరించడానికి సిద్ధమైంది. ఆమె, రణ్‌బీర్ కపూర్ జంటగా నటిస్తున్న చిత్రం ‘లవ్ అండ్ వార్’. ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్నారు. విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ ముగిసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని వేగవంతంగా పూర్తి చేసే పనిలో చిత్రబృందమని సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రేమ, యుద్ధం, భావోద్వేగాలు లాంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని, త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడించడానికి సన్నాహాలు చేస్తున్నారని బాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ రొమాంటిక్ వార్ డ్రామా వచ్చే ఏడాది థియేటర్లలోకి రాబోతుంది.

## బిగ్‌బాస్‌లోకి మేరీ కోమ్.. స్పెషల్ విషెస్ చెప్పిన ప్రియాంకా చోప్రా



ఐదుసార్లు వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన ప్రముఖ బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్ బిగ్ బాస్ 20వ సీజన్‌లో కంటెస్టెంట్‌గా అడుగుపెట్టారు. సెప్టెంబర్ 6న ఘనంగా ప్రారంభమైన ఈ హిందీ రియాలిటీ షోలో ఆమె రాబోయే 105 ఎపిసోడ్లు హౌస్‌లో గడపనున్నారు. ఈ సందర్భంగా బాలీవుడ్ స్టార్ ప్రియాంకా చోప్రా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ వీడియో విడుదల చేశారు.మేరీకోమ్‌తో ప్రియాంకకు ప్రత్యేక అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. 2014లో తెరకెక్కిన ఈ బాక్సర్ బయోపిక్‌లో ప్రియాంక ప్రధాన పాత్రలో నటించి మెప్పించారు. అప్పటి నుంచి వీరి మధ్య స్నేహం కొనసాగుతోంది. తాజాగా ఆమె బిగ్‌బాస్‌లోకి వెళ్లడంతో ఈ షోలో పాల్గొన్న ఇతర కంటెస్టెంట్లను ఉద్దేశించి ప్రియాంక మాట్లాడుతూ.. “మేరీకోమ్ మన దేశానికి గర్వకారణం. బిగ్ బాస్ 20లో ఆమె ప్రయాణం అద్భుతంగా సాగాలని కోరుకుంటున్నాను. అయితే, హౌస్‌లోని ఇతర కంటెస్టెంట్లు ఆమె పంచ్‌లతో కాస్త అప్రమత్తంగా ఉండడం మంచిది” అని సరదాగా చెప్పారు. గతంలో మేరీకోమ్ బయోపిక్ షూటింగ్ సమయాన్ని ప్రియాంక గుర్తు చేసుకుంటూ.. “నా కెరీర్‌లోనే అత్యంత కష్టమైన చిత్రం. ఒక ఫైటర్‌గా, గృహిణిగా, అలాగే తల్లిగా నటించడం నాకు సవాలుగా అనిపించింది. ఒక చిన్న గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన మేరీకోమ్.. క్రీడారంగంలో ఎదురయ్యే సవాళ్లను దాటుకుని ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయం” అని చెప్పారు ఒమంగ్ కుమార్ దర్శకత్వంలో, సంజయ్ లీలా భన్సాలీ నిర్మించిన ‘మేరీకోమ్’ సినిమా.. ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా 62వ జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని గెలుచుకుంది.

## ప్రతి ఫోన్ సుమంత్‌కే చేసేవాడిని: అఖిల్



అమ్మానాన్నకు చెప్పలేని విషయాలు కూడా సుమంత్‌కు చెబుతానని నటుడు అఖిల్ అన్నారు. సుమంత్, ఐశ్వర్య రాజేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘మహేంద్రగిరి వారాహి’ . సంతోష్ జాగర్లపూడి తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అఖిల్ అతిథిగా హాజరయ్యారు. సుమంత్‌తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ‘నేను ఏం అడిగినా సుమంత్ నో చెప్పలేదు. తను నాపై చూపిన ప్రేమకి ఎప్పుడూ రుణపడి ఉంటా’ అని చెప్పారు.

# గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం!

## చిన్న మార్పులతో పెద్ద ముప్పులకు చెక్

ఆధునిక జీవనశైలి, ఒత్తిడి, తప్పు ఆహారపు అలవాట్లు గుండె జబ్బులకు ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే ఉప్పు, నూనెను తగ్గించుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడిని నియంత్రించుకోవడం ముఖ్యం. ప్రతి ఒక్కరికి సంవత్సరానికి ఒకసారి హార్ట్ చెకప్ చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



## గుండె ఆరోగ్యానికి 5 చిట్కాలు

- తక్కువ కొవ్వు, ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోండి.
- ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయండి.
- ధూమపానం, మద్యం మానండి.
- ఒత్తిడిని తగ్గించుకోండి, సరిపడా నిద్రపోండి.
- రక్తపోటు, షుగర్, కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోండి.

# వేసవిలో శరీరానికి చల్లదనం... ఈ ఆహారాలు తప్పనిసరి

వేసవిలో డీహైడ్రేషన్, అలసట, తలనొప్పి వంటి సమస్యలు సాధారణం. ఈ సమస్యల నుండి రక్షణ పొందాలంటే సహజమైన, చల్లదనాన్ని ఇచ్చే ఆహారాలు తీసుకోవాలి.

మజ్జిగ, పెరుగు -- శరీరానికి చల్లదనం ఇస్తాయి.
కొబ్బరి నీరు -- ఎలక్ట్రోలైట్లను భర్తీ చేస్తుంది.
పండ్లు -- నీటి శాతం ఎక్కువగా ఉంటాయి.
కీర, పుచ్చకాయ -- దాహాన్ని తీరుస్తాయి.
రాగి జావ -- శక్తిని, ఖనిజాలను అందిస్తుంది.

వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే తగినంత నీరు తాగడం కూడా చాలా ముఖ్యం.






# యోగాతో మానసిక ప్రశాంతత

ఆధునిక కాలంలో ఒత్తిడి, ఆందోళన సాధారణమవుతున్నాయి. యోగా, ధ్యానం మనసుకు శాంతి, శరీరానికి ఆరోగ్యం ఇస్తాయని నిపుణులు అంటున్నారు.

**రోజూ 20 నిమిషాలు యోగా చేయండి:**

స్ట్రెస్ తగ్గుతుంది
నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది
రక్తపోటు నియంత్రణలో ఉంటుంది
మనసు ప్రశాంతంగా ఉంటుంది

# రోగనిరోధక శక్తిని పెంచే సూపర్ ఫుడ్స్ ఇవే!

వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు నుండి రక్షించుకోవాలంటే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. ఇందుకు సహజమైన ఆహార పదార్థాలు చాలా ఉపయోగపడతాయి.

ఉసిరి -- విటమిన్ జ సమృద్ధిగా ఉంటుంది.
అల్లం -- ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే శక్తి ఇస్తుంది.
వెల్లుల్లి -- శరీరాన్ని బలంగా ఉంచుతుంది.
బాదం -- విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా.
పసుపు -- యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు.



ప్రకృతి అందించిన ఆహారాన్ని అలవాటు చేసుకోండి... ఆరోగ్యాన్ని కాపాడుకోండి!

# సరిపడ నిద్ర ఆరోగ్యానికి మూలం

నిద్రలేమి వల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయి.
రోజుకు కనీసం 7-8 గంటల నిద్ర తప్పనిసరి.

మంచి నిద్ర కోసం:

రాత్రి ఒకే సమయానికి నిద్రపోవాలి.
మొబైల్, టీవీని దూరంగా ఉంచాలి.
తేలికపాటి ఆహారం తీసుకోవాలి.
సాయంత్రం తర్వాత కాఫీ, టీ తగ్గించాలి.
మంచి నిద్ర... మంచి జీవితం...

## వాతావరణం మారినప్పుడే చిన్నారులకు దగ్గు, జలుబు వస్తాయి.. ఎందుకని..?

ఖఅసం । ఒక సీజన్ నుంచి మరో సీజన్‌కు మారుతున్న సమయంలో పిల్లలు తరచూ జలుబు, దగ్గు, జ్వరం లేదా జీర్ణాశయ సంబంధిత ఇన్ఫెక్షన్ల బారిన పడటం సాధారణంగా కనిపిస్తుంది. వాతావరణం మారడం వల్లే పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని చాలామంది భావిస్తారు. అయితే వాస్తవానికి వాతావరణ మార్పు ఒక్కటే కారణం కాదు. ఉష్ణోగ్రత, తేమ, గాలి ప్రసరణ, రోజువారీ అలవాట్లలో మార్పులు, ఇతరులతో సన్నిహితంగా ఉండటం వంటి అనేక అంశాలు కలిసి ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందే అవకాశాన్ని పెంచుతాయి. వాతావరణం నేరుగా చాలా వరకు ఇన్ఫెక్షన్లను కలిగించదు. అయితే సీజన్ మారినప్పుడు ఉష్ణోగ్రత, తేమ, వెంటిలేషన్, పిల్లల రోజువారీ కార్యకలాపాల్లో మార్పులు వస్తాయి. వీటి కారణంగా కొన్ని వైరస్‌లు ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాప్తి చెందే పరిస్థితులు ఏర్పడతాయి. ముఖ్యంగా పాఠశాలలు, ఇళ ,, ఆటస్థలాల్లో పిల్లలు తోటి పిల్లలు, సోదరులు, స్నేహితులతో సన్నిహితంగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**ఉష్ణోగ్రత, తేమ ప్రభావం..**

వర్షాలు లేదా చలి మొదలైనప్పుడు పిల్లలు ఎక్కువసేపు ఇంట్లోనే ఉండటం వల్ల ఒకరితో ఒకరికి దగ్గరి సంబంధం పెరుగుతుంది. తరగతి గదులు లేదా ఇళ్లలో కిటికీలు మూసి ఉంచడం వల్ల గాలి ప్రసరణ తగ్గుతుంది. ఇలాంటి రద్దీ ప్రదేశాల్లో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందడం సులభమవుతుంది. అలాగే ఉష్ణోగ్రత, తేమలో మార్పులు కొన్ని శ్వాసకోశ వైరస్‌ల జీవనం, వ్యాప్తిపై ప్రభావం చూపుతాయి. సీజన్ మార్పుతో పిల్లల నిద్ర, బయట ఆడుకునే సమయం, నీరు తాగే అలవాటు, ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు వస్తాయి. పిల్లలు పెద్దల కంటే సాధారణ జలుబుకు ఎక్కువగా గురవుతుంటారు. సాధారణ జలుబు లక్షణాలకు వందల రకాల వైరస్‌లు కారణమవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, సీజనల్ ఫ్లూ వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు 100 కోట్ల కేసులు నమోదవుతుండగా, వాటిలో 30 నుంచి 50 లక్షల కేసులు తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తున్నాయి. భారత్‌లో ముఖ్యంగా వర్షాకాలం పిల్లల ఆరోగ్యానికి కొన్ని అదనపు సవాళ్లను తీసుకువస్తుంది. ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతోపాటు జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల ప్రమాదం కూడా పెరుగుతుంది. అయితే వర్షం పడటం వల్లనే పిల్లలకు అనారోగ్యం వస్తుందని భావించడం సరికాదు.

**ఇన్ఫెక్షన్ ఉన్నవారికి దగ్గరగా ఉన్నా..**

ఉదాహరణకు వర్షంలో తడిసిన దుస్తులతో ఇంటికి రావడం వల్లనే పిల్లలకు ఇన్ఫెక్షన్ వస్తుందని చెప్పలేం. అసలు ప్రమాదం రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎక్కువసేపు గడపడం, ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లలతో సన్నిహితంగా ఉండటం లేదా కలుషితమైన ఆహారం, నీటిని తీసుకోవడం వంటి వాటి వల్ల ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం వల్ల ప్రతి ఉష్ణోగ్రత మార్పు నుంచి పిల్లలను కాపాడటానికి ప్రయత్నించకుండా, నిజమైన ఇన్ఫెక్షన్ మూలాలను తగ్గించడంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. సీజన్ మారిన ప్రతిసారీ పిల్లలను ఇంట్లోనే ఉంచాల్సిన అవసరం లేదు. కొన్ని సాధారణ అలవాట్లను పాటించడం ద్వారా ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశాన్ని తగ్గించవచ్చు. ముఖ్యంగా భోజనం చేసే ముందు, పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కునేలా పిల్లలకు అలవాటు చేయాలి. ఒకేసారి ఎక్కువ మంది పిల్లలు ఉన్న గదుల్లో గాలి ప్రసరణ బాగా ఉండేలా చూడాలి.

**తాగునీరు శుభ్రంగా ఉండాలి..**

వర్షాకాలంలో తాగునీరు సురక్షితంగా ఉందో లేదో ప్రత్యేకంగా చూసుకోవాలి. ఆహారాన్ని తాజాగా తయారు చేసి ఇవ్వడం కూడా ముఖ్యం. పిల్లలకు సమతుల ఆహారం, తగినంత నిద్ర అందేలా చూడాలి. ఇమ్యూనిటీని పెంచుతాయని చెప్పే నిరూపణ లేని సప్లిమెంట్లపై ఆధారపడటం కంటే ఈ ప్రాథమిక ఆరోగ్య అలవాట్లకే ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. పిల్లలకు అనారోగ్యం వచ్చినప్పుడు వారిని పాఠశాలకు పంపకుండా ఇంట్లో విశ్రాంతి ఇవ్వడం వారి కోలుకోవడానికే కాకుండా ఇతర పిల్లలకు ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా అడ్డుకోవడంలోనూ

# ఇషాన్ రికార్డు డబుల్ సెంచరీ.. ఎట్టకేలకు ఈస్ట్ జోన్ ఆలౌట్..!



దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్(270) రికార్డు ద్విశతకంతో రెచ్చిపోయాడు. తొలి రోజే సెంచరీతో జట్టుకు భారీ స్కోరందించిన ఇషాన్.. రెండో రోజూ విధ్వంసాన్ని కొనసాగించాడు. కుమార కుషగ్ర (101)తో రెండొందలకు పైగా భాగస్వామ్యం నెలకొల్పాడు. ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్(72), శిఖర్ మోహన్(85)లు కూడా దంచేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ 708 పరుగలు వద్ద ఆలౌటైంది.

దులీప్ ట్రోఫీ టైటిల్ పోరులో ఈస్ట్ జోన్ జట్టు భారీ స్కోర్ కొట్టింది. తొలిరోజే సౌత్ జోన్ బౌలర్లను వణికిస్తూ ఇషాన్ కిషన్(270: 334 బంతుల్లో 30 ఫోర్లు, 7 సిక్సర్లు) మరింత భయపెట్టాడు. తొలి రోజే సెంచరీతో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పదోసారి మూడంకెల స్కోరందుకున్న ఇషాన్.. రెండో రోజూ రెచ్చిపోయాడు. ఓవర్‌నైట్ స్కోర్ 385/4తో ఆట మొదలెట్టిన జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు.సౌత్ బౌలర్ల వ్యూహాలను చిత్తు చేసిన ఈ చిచ్చరపిడుగు.. కుమార కుషగ్ర(101)తో కలిసి స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఈ క్రమంలోనే దులీప్ ట్రోఫీ ఫైనల్లో డబుల్ సెంచరీ సాధించాడు ఇషాన్. తద్వారా టైటిల్ పోరులో ద్విశతకం బాదిన ఐదో ఆటగాడిగా అతడు రికార్డు నెలకొల్పాడు.

**తొలిరోజు 385/4**

చిదంబరం స్టేడియంలో జరుగుతున్న దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ చెలరేగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జట్టుకు ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్(72), వైభవ్ సూర్యవంశీ(44)లు శుభారంభమిచ్చారు. సిరాజ్, మిలింద్ వంటి బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్న వైభవ్ తొలి వికెట్‌కు వంద రన్స్ జోడించాడు. వైభవ్ అర్ధ శతకం చేజార్చుకోగా.. ఈశ్వరన్ ఫిఫ్టీతో మెరిశాడు. ఆపై శిఖర్ మోహన్(85) ధనాధన్ ఆడాడు. లంచ్ తర్వాత నుంచి ఇషాన్, కుషగ్రలు సౌత్ బౌలర్లను విసిగిస్తూ క్రీజులో పాతుకుపోగా తొలి రోజు ఆట ముగిసే సరికి ఈస్ట్ 4 వికెట్ల నష్టానికి 385 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

# జిత్తుల మారి మోసిన్ 'నక్క'.. మళ్లీ డ్రామా చేసేందుకేనా వచ్చేది?



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ ఆసియా కప్ విషయంలో మరోసారి తన కపట బుద్ధిని ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారా? ఈ సందేహానికి ప్రధాన కారణం.. 'చీఫ్ గెస్ట్'గా ట్రోఫీ ప్రజెంటేషన్‌కు నఖ్వీ వస్తున్నట్లు వార్తలు రావడమే..! దీంతో గతేడాదిలా ఆయన మళ్లీ రసాభాస చేస్తాడనే విమర్శలు మొదలయ్యాయి.గతేడాది పురుషుల ఆసియా కప్ గుర్తుందా.. ఫైనల్‌లో టీమ్ఇండియా గెలిచింది. కానీ, ఆసియా క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా కప్పును తీసుకొనేందుకు భారత్ విముఖత చూపింది. దానికి కారణం అతడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్‌గానూ ఉన్నారు. ఇక్కడే మోసిన్ నఖ్వీ 'జిత్తుల మారి'గా వ్యవహరించారు. ట్రోఫీని తానే ఇస్తానంటూ గదిలోకి తీసుకెళ్లి పెద్ద డ్రామా చేశారు. చివరకు ఆనాటి టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఖాళీగానే తన జట్టుతో కలిసి స్వదేశానికి వచ్చాడు. ఆ తర్వాత ట్రోఫీని ఏసీసీ కార్యాలయంలో ఉంచారు. బీసీసీఐ ఎన్నిసార్లు డిమాండ్ చేసినా మోసిన్ మాత్రం వెనక్కి తగ్గలేదు.

ఇప్పుడు.. అదే తంతు

మళ్లీ సేమ్ డ్రామాను పునరావృతం చేసేందుకే అన్నట్లుగా మహిళల ఆసియా కప్ (ఔశీఎవఅం ూంఋ జబజూ 2026) ఫైనల్‌కూ ఆయన చీఫ్ గెస్ట్‌గా వస్తారనే ప్రచారం సాగుతోంది. సెప్టెంబర్ 13న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుతం టోర్నీ లీగ్ స్టేజ్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే భారత్ సెమీస్‌కు చేరుకుంది. పాకిస్థాన్ పోరాడుతోంది. టైటిల్ ఫేవరెట్‌గా భారత మహిళా జట్టే (ఔశీఎవఅం ుఋఎ ×అుఋ) ఉంది. రెండు రోజుల కిందట పాకిస్థాన్‌ను టీమ్ఇండియా చిత్తు చేయడంతో.. పీసీబీ ఛైర్మన్ ఈ కొత్త ప్లాన్ వేసి ఉంటారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఫైనల్‌లో భారత జట్టు విజయం సాధిస్తే

# స్వదేశం కోసం పనిచేయాలంటే భయం: పాక్ మాజీ స్టార్ సంచలన వ్యాఖ్యలు



ఏ క్రికెటర్ అయినా సరే ఆటకు వీడ్కోలు పలికినా కూడా స్వదేశానికి ఎంతోకొంత సేవ చేయడానికి ఆసక్తి చూపిస్తాడు. కానీ, పాకిస్థాన్ మాజీల్లో కొందరి పరిస్థితి ఇందుకు భిన్నం. సొంత దేశం కోసం పనిచేయాలంటే భయం వేస్తోందని పాక్ మాజీ క్రికెటర్ ముస్తాక్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఇటీవల ఇంగ్లాండ్‌తో (జుచీ+ జం ూఋఖ) రెండు టెస్టుల్లోనూ ఘోరమైన ప్రదర్శనతో పాకిస్థాన్ టీమ్ విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో ప్లేయర్లతోపాటు ఇద్దరు కోచ్‌లపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వేటు వేసింది. అయితే ఇలా పర్యటన మధ్యలోనే చర్యలు తీసుకోవడం సరైంది కాదని ముస్తాక్ అభిప్రాయపడ్డారు. గతంలో పీసీబీలో (ూజదీ) పని చేసిన ఆయన.. బంగ్లాదేశ్‌కు స్పిన్ కోచ్‌గానూ వ్యవహరించారు.

"నా సొంత దేశానికి సేవ చేయడానికి ఎప్పుడూ సిద్ధమే. కోచింగ్ బాధ్యతలకూ వెనుకాడబోను. ఇప్పుడున్న ఆటగాళ్లను సవాళ్లకు సిద్ధం చేసి.. అంతర్జాతీయ క్రికెట్‌పై వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీ ఇవ్వగల టీమ్‌ను తయారు చేయడానికి నాకు ఇదే అత్యంత అనువైన సమయం. కానీ, పీసీబీ మద్దతుగా నిలిస్తేనే ఇదంతా సాధ్యమవుతుంది. అయితే, సర్ఫరాజ్, గుల్‌ను తప్పించినప్పుడు ఓ క్రికెటర్‌గా నేను బాధపడ్డా. గౌరవం లేని చోట లేదా ఉన్నట్టుంది ఏదో కారణం చెప్పి తొలగిస్తే గనుక.. సొంత దేశం కోసం పనిచేయాలంటే భయం వేస్తుంది" అని ముస్తాక్ (వీబంష్ట్రుఁన ూూష్ట్రఎవస) వ్యాఖ్యానించారు.

**భిన్నంగా చూస్తారు: మిస్బా**

ఇటీవలే సెలక్టర్ పదవికి రాజీనామా చేసిన మిస్బా ఉల్ హక్ కూడా పీసీబీపై విమర్శలు గుప్పించాడు. "విదేశీ కోచ్‌లతో పోలిస్తే ఇక్కడి కోచ్‌లతో వ్యవహరించే తీరు పూర్తి భిన్నం. ఏదైనా ఓటమి ఎదురైతే చాలు విమర్శలు ఎక్కువగా స్వదేశీ కోచ్‌లపైనే ఉంటాయి. విదేశీ కోచ్‌లు వద్దని చెప్పట్లేదు. కానీ, వారికి అథారిటీ ఎక్కువగా ఇచ్చేస్తున్నారు" అని మిస్బా వ్యాఖ్యానించాడు.

**అదే పీసీబీ రియల్ ప్లాన్: అక్తర్**

పర్యటన మధ్యలోనే ఆటగాళ్లను తప్పించడంపై సర్వత్రా విమర్శలు వస్తుంటే.. పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ మాత్రం పీసీబీకి మద్దతుగా మాట్లాడటం గమనార్హం. "ఇప్పుడున్న జట్టు నుంచి పాక్ బోర్డు ఆశించిన ఫలితాలు రాలేదు. దీంతో కొందరిని తప్పించి.. కొత్త వారికి అవకాశం కల్పించింది. పాక్ జట్టు తరఫున నిబద్ధతతో ఆడే వారికే ఛాన్స్ ఇచ్చింది. అయితే, షహీన్ షా, నసీమ్ షా, హారిస్ రవూఫ్ విషయంలో బోర్డు కాస్త జాగ్రత్తగానే వ్యవహరించాలి. వీరు పాక్ క్రికెట్‌కు కీలక సభ్యులు. కొత్త జనరేషన్ నుంచి మరీ భారీ అంచనాలు పెట్టుకోవద్దు" అని అక్తర్ సూచించాడు.



# షఫాలీ వర్మ ఔట్ తర్వాత పాక్ కెప్టెన్ చేష్టలు.. ఐసీసీ చర్యలు

ఇటీవల భారత్‌తో మ్యాచ్ లో షఫాలీ వర్మ వికెట్ తీశాక పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా సంబరాలు చేసుకున్న తీరు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె వ్యవహార శైలిని ఐసీసీ తీవ్రంగా పరిగణించింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని 'లెవల్ 1'ను ఉల్లంఘించినందుకుగానూ ఆమె మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించింది.

అదే విధంగా సనా ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్ కూడా చేరింది. 24 నెలల వ్యవధిలో ఆమెకు ఇది రెండో డీమెరిట్ పాయింట్ కావడం గమనార్హం. గత ఏడాది ఆగస్టు 6న ఐర్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఒక డీమెరిట్ పాయింట్ పడింది. అంపైర్ ఔట్ అని ప్రకటించినప్పటికీ క్రీజును వదిలి వెళ్లేందుకు నిరాకరించడంతో ఐసీసీ ఈమేరకు చర్యలు తీసుకుంది.

మహిళల ఆసియా కప్‌లో భాగంగా ఇటీవల భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాక్ 55 పరుగులకే కుప్పకూలింది. భారత్ 8.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఈ లక్ష్యాన్ని ఛేదించింది. ఇన్నింగ్స్‌ను సిక్సర్‌తో ప్రారంభించి దూకుడు మీదున్న షఫాలీ వర్మ 12 పరుగులు చేసి.. ఫాతిమా సనాకు కాట్ అండ్ బౌల్డ్‌గా వికెట్ సమర్పించుకొంది. ఈ క్రమంలో పెవిలియన్ వైపు చేయి చూపిస్తూ ఫాతిమా సంబరాలు చేసుకొంది.

# లబూషేన్‌కు ఆఖరి అవకాశం.. టెస్టు స్క్వాడ్‌లో టీ20 సంచలనం..!




ఇటీవల ఫామ్ లేమితో విమర్శలు ఎదుర్కొంటున్న మార్నస్ లబూషేన్ కు మరో అవకాశం దక్కింది. స్వదేశంలో బంగ్లాదేశ్‌పై తీవ్రంగా నిరాశపరిచిన అతడిపై వేటు వేయాలనే డిమాండ్లు వస్తున్నా సెలెక్టర్లు నమ్మకం ఉంచారు. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు లబూషేన్‌ను తీసుకున్నారు. అలాగే.. ఓపెనర్‌గా మాథ్యూ రెన్‌షా చోటు దక్కించుకోగా.. టీ20ల్లో మెరుస్తున్న కూపర్ కొన్నొల్లీకి అవకాశం లభించింది.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్(ఔజ 2025-27)లో మరో కీలకమైన సిరీస్ కోసం ఆస్ట్రేలియా స్క్వాడ్‌ను ప్రకటించింది. గత సీజన్ విజేత దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌లకు పటిష్టమైన బృందాన్ని ఎంపిక చేసింది. 2018 తర్వాత తొలిసారి సఫారీ గడ్డపై పర్యటించనున్న ఆసీస్ ఇన్నింగ్స్‌ను ట్రావిస్ హెడ్‌కు జతగా మాథ్యూ రెన్‌షా ఆరంభించే అవకాశముంది. ఆశ్చర్యంగా మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లబూషేన్ వేటు తప్పించుకున్నాడు.

స్వదేశంలో ఇటీవల బంగ్లాదేశ్‌పై మూడు ఇన్నింగ్స్‌లో 1, 13, 4 పరుగులతో విమర్శలపాలైన అతడికి చివరి అవకాశంగా స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. గత మూడేళ్లుగా.. 41 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క శతకం కూడా చేయని లబూషేన్ సఫారీలపై రాణిస్తే సరి. లేదంటే.. అతడి కెరీర్ ప్రమాదంలో పడినట్టే.

**రెండో స్పిన్నర్..**

టీ20ల్లో విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడుతున్న కూపర్ కొన్నొల్లీని టెస్టులకు సిద్ధం చేయాలనుకుంటున్న ఆస్ట్రేలియా క్రికెట్ అతడిని సఫారీ సిరీస్‌కు ఎంపిక చేసింది. ఇక బౌలింగ్ యూనిట్‌లో పెద్దగా మార్పులేమీ చేయలేదు సెలెక్టర్లు. కమిన్స్ నేతృత్వంలోని పేస్ దళంలో స్టార్క్, బొలాండ్, నాసిర్, హేజిల్‌వుడ్ ఉండగా.. లియాన్‌కు తోడుగా కుహ్నేమన్ రెండో స్పిన్నర్‌గా స్క్వాడ్‌లో స్థానం సాధించాడు. డబ్ల్యూటీసీలో కీలకమైన మూడు టెస్టుల సిరీస్ కోసం ఆస్ట్రేలియా అక్టోబర్‌లో దక్షిణాఫ్రికా వెళ్లనుంది. దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ స్టేడియంలో అక్టోబర్ 9వ తేదీన మొదటి మ్యాచ్‌తో సిరీస్ మొదలవ్వనుంది. అక్టోబర్ 18న రెండో మ్యాచ్, 27న మూడో టెస్టులో సఫారీలతో కమిన్స్ సారథ్యంలోని ఆసీస్ తలపడనుంది.

ఆస్ట్రేలియా స్క్వాడ్ : మాథ్యూ రెన్‌షా, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నేమన్, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లిస్, కూపర్ కొన్నొల్లీ, కామెరూన్ గ్రీన్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ క్యారీ(వికెట్ కీపర్), ప్యాట్ కమిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్, స్కాట్ బొలాండ్, మైఖేల్ నాసిర్, లియాన్.

## రుద్ర-శివ సాంస్కృతిక సంస్థ 13వ వార్షికోత్సవ వేడుకలు




**నెల్లుట్ల రవీందర్‌రావుకు 'రుద్ర-శివ జాతీయ ప్రతిభా పురస్కారం' సంగీత విభావరి, శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శన**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:** రుద్ర-శివ సాంస్కృతిక సంస్థ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవాన్ని సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు, కళాకారులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రతిభావంతులను సత్కరించనున్నారు.

కార్యక్రమంలో భాగంగా నెల్లుట్ల రవీందర్‌రావుకు 'రుద్ర-శివ జాతీయ ప్రతిభా పురస్కారం' ప్రదానం చేయనున్నారు. పలువురు ప్రముఖులు, సాహితీ, సాంస్కృతిక రంగాలకు చెందిన విశిష్ట అతిథులు సభా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు సంగీత విభావరి నిర్వహించనుండగా, అనంతరం 'శ్రీకృష్ణ రాయబారం' పూర్తి నాటకాన్ని ప్రదర్శించనున్నారు. రాత్రి 8 గంటలకు ముఖ్య అతిథుల సమక్షంలో సభా కార్యక్రమం, ప్రతిభా పురస్కారాల ప్రదానం జరగనుంది.

చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్‌లో సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ వేడుకలు కొనసాగనున్నాయి. కళాభిమానులు, సాహితీవేత్తలు, సంగీత ప్రియులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రుద్ర-శివ సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు కోరారు.

## భూపతి మ్యూజికల్స్ ఆధ్వర్యంలో తెలుగు, హిందీ సినీ గీతాల సంగీత విభావరి






**సాహిత్యం చూడకుండా ట్రాక్స్‌పై పాటలు పాడే గాయనీ గాయకులకు ప్రత్యేక వేదిక**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:** భూపతి మ్యూజికల్స్ ఆధ్వర్యంలో, శ్రీ భూపతి కృష్ణకుమార్ నిర్వహణలో తెలుగు, హిందీ సినీ గీతాలతో ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. సాహిత్యం చూడకుండా ట్రాక్స్‌పై తెలుగు, హిందీ సినీ గీతాలు పాడగల గాయనీ గాయకులకు 'స్వాగతం--సుస్వాగతం' అంటూ నిర్వాహకులు ఆహ్వానం పలికారు.

సంగీతంపై ఆసక్తి, ప్రతిభ కలిగిన గాయనీ గాయకులకు తమ గాన ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. పాత, కొత్త తెలుగు మరియు హిందీ సినీ గీతాలతో సంగీత ప్రియులను అలరించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.

సెప్టెంబర్ 7న సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలోని శ్రీ కళా లలిత కళావేదికలో కార్యక్రమం జరగనుంది. సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో 'టిబిఆర్ ఐకాన్ అవార్డ్స్'






**15వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతిభావంతులకు పురస్కారాలు, సర్టిఫికేషన్లు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:** తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ (ఇంటర్నేషనల్) 15వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని 'టిబీఆర్ ఐకాన్ అవార్డ్స్ అండ్ సర్టిఫికేషన్' కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన చిన్నారుల నుంచి వయోవృద్ధుల వరకు పలువురిని ఈ సందర్భంగా సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమానికి హైదరాబాద్ సిటీ అదనపు డీసీపీ (అడ్మిన్-సీఏఆర్) రామదాసు తేజావత్, వంశీ ఇంటర్నేషనల్, వేగేశ్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. వంశీ రామరాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. గౌరవ అతిథిగా పీవీపీ అంజనీ కుమారి, ప్రత్యేక అతిథిగా కల్నల్ డా. పి. శ్రీనాగేష్ పాల్గొననున్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, చైర్మన్ డా. చింతపట్ల వెంకటాచారి, ప్రత్యేక జ్యూరీ సభ్యుడు డా. టి.వి. అశోక్ కుమార్ కార్యక్రమంలో పాల్గొంటారు. సాంస్కృతిక కార్యక్రమాలకు టిబీఆర్ చీఫ్ కో-ఆర్డినేటర్ లక్ష్మి శాంతి వ్యవహరించగా, కల్చరల్ వింగ్ కో-ఆర్డినేటర్ మధుసూదన్ రావు కార్యక్రమ నిర్వహణలో సహకరించనున్నారు.

ఈ సందర్భంగా చుందూరు సుజాతకు టిబీఆర్ ఐకాన్ అవార్డు, ర్యాలి సాయిరాంకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, ఇందిరా శశిధర్‌కు టిబీఆర్ ఐకాన్ అవార్డు ప్రదానం చేయనున్నారు. పేపర్ కరెన్సీ నోట్లు, నాణేల సేకరణలో ప్రత్యేక అభిరుచికి డి.ఆర్.వి. ప్రసాద్ రావు, క్రీడా రంగంలో ప్రతిభకు జలసూత్రం వెంకటరావులను సత్కరించనున్నారు.

చిన్నారుల్లో హమ్మింగ్ ట్యూన్స్ ద్వారా పాటలను గుర్తించి పాడగల ప్రతిభకు బేబీ అక్షర ద్వితి మాదిరాజు, అసాధారణ అభ్యాస నైపుణ్యాలకు ఏడు నెలల చిన్నారి మాస్టర్ విహాంత్, ఐదేళ్లలోపు వయసులో వేగవంతమైన జ్ఞాపకశక్తికి మాస్టర్ రియాన్ష్ బుర్రా ప్రత్యేక గుర్తింపు పొందనున్నారు.

కార్యక్రమంలో భక్తిగాన శిరోమణి అనురాధ, బాల గాయని బేబీ నయన క్షేత్ర మాదిరాజు గాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 1.30 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమై, సాయంత్రం 6.30 గంటలకు అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ--కళా వెంకట దీక్షితులు వేదికలో ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## డా. ఆలూరి విజయలక్ష్మికి 'వంశీ-భానుమతి జాతీయ సాహితీ పురస్కారం-2026'




**భానుమతి రామకృష్ణ 102వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 7:** ప్రముఖ రచయిత్రి, నటీమణి, దర్శకురాలు, నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, పద్మభూషణ్ డా. పి. భానుమతి రామకృష్ణ 102వ జయంతిని పురస్కరించుకుని లి'వంశీ-భానుమతి జాతీయ సాహితీ పురస్కారం-2026'లిను ప్రముఖ రచయిత్రి, సామాజిక సేవావేత్త, గైనకాలజిస్ట్ డా. ఆలూరి విజయలక్ష్మికి ప్రదానం చేయనున్నారు. వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సహకారంతో లేఖిని తెలుగు రచయిత్రుల మహావేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించనున్నారు.

కార్యక్రమానికి తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ప్రముఖ సాహితీవేత్త డా. వోలేటి పార్వతీశం సభకు అధ్యక్షత వహించనుండగా, రచయిత్రి డా. అమృతలత సభను ప్రారంభించనున్నారు. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు విశిష్ట అతిథిగా పాల్గొననున్నారు.వంశీ సంస్థల వ్యవస్థాపకుడు కళాబ్రహ్మ శిరోమణి డా. వంశీ రామరాజు స్వాగతోపన్యాసం చేయనున్నారు. ప్రముఖ రచయిత్రి శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మి ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. వంశీ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి శైలజ సుంకరవల్లి కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా భానుమతి రామకృష్ణ సాహిత్యం, నటనా వైదుష్యం, 'అత్తగారి కథలు', 'నాలో నేను' తదితర రచనలపై సాహితీవేత్తలు, రచయిత్రులు ప్రసంగించడంతో పాటు భానుమతి ఆలపించిన పాటల ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు.

# బహుజన ఆత్మగౌరవ వాగ్గేయకారుడు

తెలుగు సాంస్కృతిక చరిత్రలో విలక్షణ కలం, గళం మాస్టార్జీ. ఐదు దశాబ్దాల పాటు పాటకే తన జీవితాన్ని ధారపోసిన చరిత్ర తనది. అది మాత్రమే కాదు. ఎర్రపాటల ప్రభంజనం సమాజాన్ని పదునెక్కిస్తున్న కాలంలో తనదైన ప్రత్యేక దారిని వేసుకున్నారు. ఈ దేశంలో ఏ మార్పు రావాలన్నా ముందు సామాజిక అంతరాలు తొలగాలనే ఎరుక తనకు మొదటి నుంచే ఉంది. అట్లా తన యవ్వనకాలాన్ని కళకు అంకితం చేశారు. ఇల్లు మరిచి, పల్లె మరిచి జాతిని మేల్కొల్పడానికి సిద్ధమయ్యారు. నలుగురు నడిచిన దారిలో నడవడం ఎవరికైనా సులభమే. అదే తానే కొత్త మార్గాన్ని వేసుకోవడమంటే మాటలు కాదు. ఎన్నో ఎదుర్కోవాలి. నిందలు, విమర్శలు, సూటిపోటి మాటలు, ఒకటేమిటి ప్రతిరోజూ తనకొక సవాలే. అలాంటి సవాళ్లను ఎదుర్కొన్న మాస్టార్జీ తన ఆత్మగౌరవ సాంస్కృతిక జెండాను తెలుగు నేల మీద ధిక్కారంతో ఎగరేసి నిలబడ్డారు. 1970ల్లోనే గద్దర్ మొదలయ్యారు. విప్లవ పాటను భుజానికెత్తుకున్న విఠల్‌రావే తర్వాత గద్దర్‌గా మారారు. అదే కాలంలో జననాట్యమండలి కళాకారులకు నృత్యరూపకాలు నేర్పడానికి వెళ్లిన గంగధారి శ్రీరాములే ఈ మాస్టార్జీ. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. గద్దర్‌కు, గద్దర్ వంటి ఇతర కళాకారులకు పాటకు అనుగుణమైన అడుగులు వేసే లయాత్మకతను నేర్పింది మాస్టార్జీనే. ఈ విషయాన్ని గద్దరే పలుమార్లు వేదికల మీద చెప్పారు. విప్లవోద్యమ పాట జానపదాలు, పల్లెసుద్దులు, కవాలీ వంటి బాణీను సృజియించింది. కానీ మాస్టార్జీ పాట అలా కాదు, పాటకు అదనంగా లలిత సంగీత ఒరవడిని జతచేశారాయన.

ఇక వస్తువు పరంగా కూడా మాస్టార్జీ కొత్త పంథాను ఎత్తుకున్నారు. అదే మూలవాసీ తాత్విక సిద్ధాంతం. కొత్త శివమూర్తి, గ్యార యాదయ్య, ఎర్ర ఉపాళి వంటి వారికంటే ముందే మాస్టార్జీ మూలవాసీ దృక్పథంతో పాటలు రాశారు. మహాత్మ జ్యోతిరావు పూలే తన 'గులాంగిరి' పుస్తకంలో పేర్కొన్నట్టు భారతదేశ చరిత్రను ఆర్యులకు ముందు, ఆర్యులకు తరువాతగా చూశారు. సమస్త రంగాలు సాంస్కృతిక దురాక్రమణకు గురైన కుట్రను బద్దలుకొట్టినవాడు మాస్టార్జీ. మార్క్సిస్ట్ ఫిలాసఫీలో కులాన్ని ఉపరితల అంశంగా మాత్రమే చూసే దృష్టికోణాన్ని తప్పుపట్టారాయన. కుల సమస్య పరిష్కారం కానంతవరకూ ఈ దేశంలో విప్లవం రాదన్న అంబేద్కర్‌ను ఆవాహన చేసుకున్నారు. అందుకే కుల సమస్యను ప్రధానం చేస్తూ అనేక పాటలు రాశారు. విప్లవోద్యమంలో కులం మీద అడపాదడపా ఒకటి రెండు పాటలు వచ్చి ఉండవచ్చు. కానీ, అవి మాస్టార్జీ వలె కుల సమస్యకు పరిష్కారాన్ని అంబేద్కరిజంలో చూపినవి కావు. మాస్టార్జీ ఏ పాటను తీసుకున్నా అది అంబేద్కర్ పొలిటికల్ ఫిలాసఫీ పాఠాన్ని బోధిస్తుంది. ఈ సమాజం ఇట్లా ఎందుకుందో చారిత్రకంగా తెలియజేస్తుంది. అదీ మాస్టార్జీ పాటకున్న తాత్విక బలం.




ఇక 1990లకు వచ్చేసరికి విప్లవోద్యమం ఒకవైపు, అస్తిత్వ చైతన్యం మరోవైపు తెలుగు సమాజాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. అలాంటి కాలంలో కాన్షీరాం తెలుగునాట అడుగుపెట్టారు. ఆ సమయంలో కాన్షీరాంకు మాస్టార్జీ పాట మీద గొప్ప భరోసా కలిగింది. బహుజనులను చైతన్యం చేసే పాటను మాస్టార్జీ మాత్రమే సృష్టించగలడనే నమ్మకం కలిగింది. నూటికి ఎనభై ఐదుశాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం రావాలన్న కాన్షీరాం పిలుపునందుకుని అనేక పాటలు రాశారు మాస్టార్జీ. ఆధిపత్యకులాల దోపిడీ కోటల గుట్టును రట్టు చేశారు. అగ్రవర్ణ పార్టీలు ఎట్లా బహుజనులను మభ్యపెడుతుంటాయో చెబుతూ "జోజోర దళితన్న" వంటి పాటలు రాశారు. "వింటివా మల్లన్న కాలేజీ సదువుల్ల కులం చేసే గమ్మత్తు" అంటూ విద్యా వ్యవస్థలోని కులం కుళ్లును కూడా ఎండగట్టారు. "ఎద్దుకూర తిన్నోడే ఎంత ముద్దుగున్నాడే" అంటూ దళితుల ఆహారపు అలవాటును ఆత్మగౌరవంతో ఎలుగెత్తి చాటారు. 2001లో దక్షిణాఫ్రికా దర్బన్ సదస్సులో పాల్గొని అప్పటికప్పుడు "దీశ్రీఖఎిని అం ఎముఖ్ఎ" అనే పాటను రాసి, పాడి, ప్రపంచ దేశాల అభిమానులను సంపాదించుకున్నారు.

ఇట్లా మాస్టార్జీ పాటల్లో ఎన్నో ఆణిముత్యాలు ఉన్నప్పటికీ ఆయన పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే పాట "అందుకో దండాలు బాబా అంబేద్కరా...". ఈ పాటకు కూడా యాభయ్యేళ్లు నిండాయి. అంబేద్కర్ పేరు అంతగా సామాన్య జనానికి తెలియని కాలం అది. అలాంటి కాలంలో అంబేద్కర్ జీవిత చరిత్రను ఈ పాట ద్వారానే మాస్టార్జీ అందించారు. నేటి వరకూ అంబేద్కర్ మీద ఎన్ని పాటలొచ్చినా, తెలుగులో అంబేద్కరిస్ట్ ఉద్యమానికి తలమానికమైన పాట ఇదేనంటే అతిశయోక్తి కాదు. ఈనాటికీ ఇదొక ప్రార్థనాగీతం. ఈ పాటలో మాస్టార్జీ సరికొత్త ప్రయోగం చేశారు. చరణాల్లో మొదటి సగం వరకూ ప్రధాన గాయకుడు పాడితే, వింటున్న జనమే మిగిలిన సగాన్ని పూరించేలా పాటను మలిచారు. అట్లా అంబేద్కర్‌ను ప్రజల వద్దకు చేర్చిన "కల్చరల్ కమాండర్" మాస్టార్జీనే.

ఒక్క అంబేద్కర్‌నే కాదు, బహుజన మహనీయులైన బుద్ధుడు, రవిదాస్, జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి, సాహు మహారాజ్, పెరియార్ నారాయణ గురు, అన్నాబావు సాటే, సదాలక్ష్మి, జాషువా, కాన్షీరాం, గద్దర్‌ల మీద పాటలు రాశారు. నిరక్షరాస్యులైన ప్రజలకు అందరూ తెలిసే అవకాశం లేని లోటును మాస్టార్జీనే కొంత పూడ్చారు.

బహుజన వాగ్గేయకారుడిగా విశేషమైన కృషి చేసిన మాస్టార్జీ పాట దగ్గరే ఆగిపోలేదు. సాంస్కృతిక కార్యకర్తగా తన తోటి కళాకారులను కూడగట్టి ఒక సైన్యాన్ని తయారు చేశారు. విశ్వజన కళామండలి ఏర్పాటు చేశారు. బీఎస్ రాములు, వీఆర్ నారగోని, గూడ అంజయ్య వంటి వారితో కలిసి 'దరకమే' స్థాపించారు. మాస్టార్జీ స్థాపించిన దళిత కళామండలికి ఇప్పుడు యాభయ్యేళ్లు. ప్రజలను ఆలోచింపజేయడంలో పాట అవసరమైన చోట పాట, నృత్యరూపకం అవసరమైతే బ్యాలేలు, అలాగే "రిక్షా రాజయ్య, స్కోరెంత?, అఖండ విప్లవజ్యోతి అంబేద్కర్, ఇందాకటిది ఉందా?, ఈ పిచ్చికి పేరు పెట్టండి, వందగొంతులు వెయ్యి ప్రశ్నలు, ఔను మల్లా (వీధి నాటకం), కాముడు, అమ్మా... ఆవు" వంటి నాటికలు రచించి, ప్రదర్శించారు. అలాగే అంగులీమాలుడు, ఎర్రగబ్బిలం, రాజు--రాయలు--మంత్రి తిమ్మరుసు వంటి నాటకాలు రచించారు. మట్టిపూలు అనే కవితా సంపుటిని ప్రచురించారు. ఇక 'గుర్తుకొస్తున్నాయి' కథా సంపుటితో పాటు మాస్టార్జీ రాసిన అనేక పాటలను వివిధ సందర్భాల్లో పుస్తకాలుగా వెలువరించారు. అవే 1. దళిత గీతాలు, 2. మూలవాసుల పాటలు, 3. బౌద్ధగీతాలు, 4. వెన్నెల గానం, 5. సమతాగీతాలు, 6. విశ్వనరుడు, 7. బహుజన పితామహులు (సీడీ), 8. కుర్రో కుర్రు, 9. చైతన్య గీతమాలిక (సీడీ), 10. గురు రవిదాసు పాటలు, 11. బీఎస్పీ పాటల (సీడీ)ను వెలువరించారు. ఇట్లా సామాజిక న్యాయ పోరాటంలో మాస్టార్జీ పాట, కళ పోషించిన పాత్ర వందలాదిమందిని ప్రభావితం చేసింది. కులనిర్మూలన దిశగా ప్రజలను చైతన్యం చేసే సాంస్కృతిక శక్తిగా నిలిచింది.


edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136